


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | మంగళవారం 11-07-2023 | సంపుటి : 04 | సంచిక : 271 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## వారాహి యాత్రను ప్రజలే అడ్డుకుంటారు

సిఎం జగన్‌ను నువ్వు అని సంబోధిస్తారా?
పవన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ఆళ్లనాని



ఏలూరు,జూలై10 : ఏలూరులో వారాహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఆళ్లనాని ఫైర్ అయ్యారు. వారాహి యాత్రను ప్రజలు అడ్డుకునే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే చంద్రబాబు మార్గదర్శకంలో పవన్ విషం చిమ్మారని వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పేరు ఉచ్చరించే స్థాయి, అర్హత పవన్‌కు లేదన్నారు. సీఎం జగన్‌ను నువ్వు అని ఏకవచనంతో విమర్శించడానికి పవన్ ఏలూరు వచ్చారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్ర చేస్తే ప్రజలకు నష్టం అని కుంటి సాకులు చెప్పి సినిమా షూటింగ్‌లు చేసిన వ్యక్తి పవన్ అంటూ విరుచుకుపడ్డారు. ఏలూరులో అంబేద్కర్ సాక్షిగా పవన్ పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి అవగాహన లేకుండా పవన్ నీచమైన వ్యాఖ్యలు చేశారన్నారు. అసాంఘిక శక్తులకు వాలంటీర్లు ప్రజల సమాచారాన్ని చేరవేస్తున్నారనడం దౌర్భాగ్యమన్నారు. కేంద్ర నిఘా వ్యవస్థ పవన్ చుట్టూ ఉందా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు నిఘా వ్యవస్థ, స్క్రిప్ట్ చదివి పవన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏలూరు వింత వ్యాధిపై పవన్ అవగాహన లేకుండా మాట్లాడారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో రూ.19 కోట్లు, జగన్ హయాంలో రూ.80 కోట్లు వెచ్చించి తమ్మిలేరు రక్షణ గోడ 90 శాతం తానే నిర్మించినట్లు చెప్పారు. ఏలూరు ఆసుపత్రికి జీవం పోసి, మెడికల్ కాలేజ్ తీసుకొచ్చామన్నారు. కుట్రపూరితంగా అసత్యాలు చెప్పి ఏలూరు ప్రజలను పవన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఏలూరు శ్మశానంలో ఎ÷-లాష్ స్వచ్ఛంద సంస్థ ఆక్రమణలు తొలగించింది తానే అని అన్నారు. శ్మశానంలో ఏసీ రూమ్‌లు, ఏసీ గదులు పెట్టారన్న ఫిర్యాదులపైనే చర్యలు తీసుకున్నామన్నారు. ఏలూరు అభివృద్ధిపై పవన్ ఎప్పుడు బహిరంగ చర్చకు అయినా తాము సిద్ధం అంటూ ఆళ్లనాని సవాల్ విసిరారు.

## కొడాలి నానికి ఏమయ్యింది

అనారోగ్యం అంటూ పుకార్లు

విజయవాడ,జూలై10: మాజీ మంత్రి, గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని తీవ్ర అనారోగ్యా నికి గురైనట్టు సమాచారం. ప్రస్తుతం కొడాలి నాని క్యాన్సర్‌తో బాధపడుతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారని కూడా నెట్టింట టాక్ నడుస్తోంది. ఆయన తన అనారోగ్యం దృష్ట్యా త్వరలోనే రాజకీయాలకు స్వస్తి పలకనున్నారని.. త్వరలోనే ఆయన తమ్ముడి కొడుకు రాజకీయ వారసుడిగా ఎంట్రీ ఇవ్వనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది.
అయితే గతంలో కూడా కొడాలి నాని అనారోగ్యం విషయంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సోషల్ మీడియాలో తీవ్ర ప్రచారం జరిగింది.

## ఆధారాలతో చూపిస్తా.. మీ చిన్నాన్నను కొట్టుపో: కేతిరెడ్డికి జేసీ సవాల్

తాడిపత్రి: ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.'మీ కుటుంబం ఎలా బతికిందో నేను చెబుతాను.. చెప్పుతో కొడుదువురా' అంటూ సవాల్ విసిరారు. గత శనివారం కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డిలపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపణలు చేయడంపై .. చెప్పుతో కొడతామంటూ వెంకట్రామిరెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకార్ రెడ్డి మరోసారి మీడియా సమావేశం నిర్వహించారు."మీ కుటుంబం ఎలా బతికిందో చెబుతాను. మీ తాత చనిపోతే శవాన్ని తీసుకెళ్లే ధైర్యం కూడా మీకు లేదు. నన్ను చప్పుతో కొడతారా? చల్లా సుబ్బరాయుడు సహాయం చేయకపోతే మీ తాత శవాన్ని తీసుకెళ్లలేని పరిస్థితిలో మీరప్పుడు ఉన్నారు. మీ చిన్నాన్న పేదలకు దక్కాల్సిన పంటల బీమాను అక్రమంగా లక్షల రూపాయలు కొట్టేశాడు చెప్పుతో కొట్టుపో. లండన్ హోటల్‌లో వెయిటర్‌గా పని చేసిన నువ్వు.. ఇక్కడ గొప్పలు చెబుతున్నావు. ఇప్పటికే ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల నుంచి నీ బాధితులు ఆధారాలు ఇస్తామంటూ ఫోన్లు చేస్తున్నారు" అని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై జేసీ విమర్శలు గుప్పించారు.



# ఉత్తరాదిని వణికిస్తున్న కుంభవృష్టి

భారీ వర్షాలతో జనజీవనం అతలాకుతలం
హిమాచల్‌లో పొంగి ప్రవహిస్తున్న బియాస్ నది
వర్షాల కారణంగా 22 మంది మృతి చెందినట్లు గుర్తింపు
మనాలిలీ వరద భీభత్సంతో పర్యాటకుల ఆందోళన





న్యూఢిల్లీ, జూలై 10(: ఉత్తర భారతదేశాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కశ్మీర్ సహా ఉత్తరాదిలోని చాలా ప్రాంతాల్లో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. యమున సహా పలు నదులు పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో వరద పోటెత్తి పలు ప్రాంతాలు నీటిలో చిక్కుకుపోయాయి. వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో మొత్తం 22 మంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ-కశ్మీర్ లో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. యూపీ, ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదు మరణాలు నమోదయ్యాయి. ఉత్తరాది రాష్టాల్లో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా గత రెండు రోజులుగా హిమాచల్ ప్రదేశ్‌ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆ రాష్ట్రంలో కురిసిన వర్షానికి బియాస్ నది సహా అనేక నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో ఆ నీరంతా గ్రామాల్లోకి చేరడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీలో వరదలు బీభత్సం సృష్టించాయి. వరద ఉధృతికి దుకాణాలు, కార్లు కొట్టుకుపోయాయి. బియాస్ నది ఉగ్రరూపం దాల్చడంతో మరో టూరిస్ట్ స్పాట్ కులూలోనూ దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు మండీ జిల్లాలోనూ పరిస్థితులు బాగోలేవు. అక్కడ వరద ఉధృతికి ఓ ఉక్కు వంతెన కొట్టుకుపోయింది. హిమాచల్ ప్రదేశ్ లోని 10 జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 14 చోట్ల పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. 13 ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. రాష్ట్రంలో 700 రహదారులను మూసివేశారు.
మరోవైపు చండీగఢ్, హరియాణా రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. చండీగఢ్ లో ఇప్పటి వరకు 322.2 మి.మీ, హరియాణాలోని అంబాలాలో 224.1 మి.మీ వర్ష పాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ హిమాలయ ప్రాంతం, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక పశ్చిమ భారతదేశం, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, గుజరాత్ లోని ఘాట్ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మూడు రోజుల తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొంది.'రాబోయే ఐదు రోజుల్లో పశ్చిమ బెంగాల్, సిక్కిం, అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయి. జులై 10న జార్ఖండ్, జులై 12 మధ్య బీహార్ లోని అండమాన్ నికోబార్ దీవుల్లో వర్షాలు కురుస్తాయి' అని ఐఎండీ తెలిపింది.

## దిల్లీ ఆర్డినెన్స్ వ్యవహారం.. కేంద్రానికి 'సుప్రీం' నోటీసులు



దిల్లీ: దేశ రాజధాని దిల్లీ లో ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య వివాదం సాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారాల నియంత్రణ విషయంలో కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దిల్లీ ప్రభుత్వం ఇప్పటికే సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ జస్టిస్ పీఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఈ పిటిషన్‌పై తమ వైఖరిని తెలపాలని కోరుతూ.. కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. దీంతోపాటు ఈ పిటిషన్‌ను సవరించి, లెఫ్టినెంట్ గవర్నర్ (ఆవశ్రీప్త్రతి ఒఉ)ను ప్రతివాదిగా చేర్చాలని దిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను జులై 17కు వాయిదా వేసింది. ఐఏఎస్‌లు సహా ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై స్థానిక ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని సుప్రీం కోర్టు గతంలో దిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే.. ఈ విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను తుది మధ్యవర్తిగా చేస్తూ కేంద్రం మే 19న ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. కానీ, దిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీన్ని వ్యతిరేకిస్తోంది.

## చంద్రబాబు,కరవు కవల పిల్లలు

మంత్రి కాకాణి విమర్శలు

పల్నాడు,జూలై10(ఆర్ఎన్ఎ): ప్రతిపక్షాలు రాష్ట్రంలో ఒక్క మంచిపని జరిగినా జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వ్యవసాయ పరిశోధనా కేంద్ర, ల్యాబ్‌లను మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... చంద్రబాబు - కరువు కవలపిల్లలని వ్యాఖ్యలు చేశారు. రైతాంగ అవసరాలు తెలియని వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. వ్యవసాయం దండగ అన్నవ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రాజెక్ట్ మీద పెట్టుబడులు పెడితే ఖర్చు తప్ప రాబడి లేదు అన్న ఏకైక సంస్కరణ కర్త టీడీపీ చీఫ్ అని అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు ప్రపంచంలో ఏకైక చాంపియన్ అవార్డుకు ఎంపికవ్వడమే ఉదాహరణ అని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్



చంద్రబాబు కోసం పనిచేస్తున్న నటుడు
జనసేనాని కాదు..చంద్రబాబు సేనాని
అంతా ఒక్కటే కనుక పార్టీని టిడిపిఓ విలీనం చేయాలి
పవన్ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిమంతరి అమర్‌నాథ్

విశాఖపట్నం,జూలై10: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ఎంజాయ్ స్టార్ అని.. ఆంధ్రలో గంజాయి స్టార్ అని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. పొలిటికల్ సైడ్ హీరో, తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో, పవన్ కళ్యాణ్ రాజకీయాల గురించి మాట్లాడితే అలాగే ఉంటుందన్నారు. పవన్ నిరాశ, ఆవేదన బాధతో ఉన్మాదిలా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు మాట్లాడాల్సిన మాటలేనా? అవి అని గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలను, వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అంటారని పవన్‌ను ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ జనసేనాని కాదని, చంద్రబాబు సేనాని అని ఎద్దేవా చేశారు. జనసేనను టీడీపీలో కలిపి వేయచ్చు కదా అని ప్రశ్నించారు. వేర్వేరు బ్యానర్‌లో ఉంటేనే డబ్బులు వస్తాయని కలపడం లేదన్నారు. వెబ్ సిరీస్‌లా వారాహి యాత్ర ఉందన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వైసీపీ ఖండిస్తోందన్నారు. పవన్, చంద్రబాబు, లోకేష్ కలసి తిరగవచ్చు కదా అని ప్రశ్నించారు. వారు అధికారంలోకి వస్తే పథకాలు తీసేస్తామని, వలంటిర్ వ్యవస్థను రద్దు చేస్తామని చెపొచ్చు కదా అని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు.వలంటీర్లు ఎక్కడ అమ్మాయిలు ఉన్నారో ఆ సమాచారం ఇస్తున్నారని విమర్శలు చేస్తున్నారన్నారు. ఏపీ వాలంటీర్ వ్యవస్థను కించ పరిచేలా పవన్ వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ రాష్ట్రంలో పవన్‌ను చూస్తేనే ఎక్కడ కనిపిస్తే తాళి కట్టేస్తారే మోనని ఆడపిల్లలు భయపడుతున్నారని గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. వాలంటీర్లు విమెన్ ట్రాఫికింగ్‌కు పాల్పాడుతున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్‌కు మంత్రి అమర్‌నాథ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఏపీలో ఆడపిల్లలు పవన్ చూసి భయపడుతున్నారని అన్నారు. ఎక్కడ రోడ్డుపై కనిపిస్తే తాళి కట్టేస్తారో అని జడుసుకుంటున్నారని అన్నారు. ఏ ముహూర్తాన ఆయనకు కల్యాణ్ అని పేరు పెట్టారో దాన్ని సార్థకం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్ తన కోసం ఎదగడం మానేసి చంద్రబాబు కోసం పని చేస్తున్నారని... అందుకే జగన్‌పై వైసీపీ లీడర్లపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌తో పోల్చుకునే అర్హత కూడా పవన్ కల్యాణ్‌కు లేదన్నారు. ఆయన 2011లో పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చారని వివరించారు. పవన్ కల్యాణ్ 2008 నుంచి ట్రై చేస్తున్నారని ఏం చేశారని ప్రశ్నిం చారు. తిరుగుబోతు సంసారం, కాపురాల గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో పవన్ కల్యాణ్ రాజకీయల గురించి మాట్లాడితే అలా ఉంటుందన్నారు. తీవ్ర నిరాశతో మాట్లాడిన మాటలుగా ఉన్నాయన్నారు. రాజకీయంగా ఎదుగుదల లేదు, ఎమ్మెల్యేను కాలేను. ఎవరూ ఓట్లు వేయరు, రాజకీయాలకు పనికిరాను అని అనుకుంటున్నారన్న ఆవేదనతో చేసిన వ్యాఖ్యలుగా చూడాలన్నారు. అందుకే ఉన్మాది మాట్లాడిన మాట్లాడు తున్నారని విమర్శించారు. ఒక రాజకీయ పార్టీని నడిపే అధ్యక్షుడు మాట్లాడాల్సిన మాటలేనా అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. 9 నెలల్లో రానున్న ఎన్నికల కోసం పార్టీ రెడీ అవుతున్నాయి, అధికారంలోకి రావడానికి ఏం చేయాలో, ఎలా ప్రజలను మెప్పించాలో మానేసి ఈ దూషణలేంటని నిలదీశారు. ఓ రాజకీయా పార్టీని స్థాపించి ప్రజల్లోకి వచ్చినప్పుడు అధికారంలోకి ఏం చేయబోతున్నారు, ఏ సందర్భంలో పార్టీ పెట్టారు అని చెప్పాలన్నారు. 2024లో అవకాశం ఇస్తే ఏ పనులు చేస్తారో చెప్పుకోవాలని సూచించారు. అవి మానేసి నిత్యం జగన్‌ను, ప్రభుత్వాన్ని నిందిస్తూ నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్మాదిలా ప్రవరిస్తూ, హావభావాలను ప్రదర్శిస్తూ మాట్లాడిన మాటలను వైసీపీయే కాదు ప్రజలు కూడా ఖండించాలన్నారు. సహజంగా ఆయన మాటలు సైకో ఫ్యాన్స్‌కో నచ్చవచ్చని అన్నారు. నిజం లేకుండా కేవలం విమర్శిస్తే రాజకీయంగా ఉపయోగపడుతుందనే ఉద్దేశం మాట్లాడినట్టు కనిపిస్తోందన్నారు. చెప్పులు ఎత్తి చూపించడం పవన్‌కు అలవాటుగా మారిందని... ఇప్పుడు ఆయన మాట్లాడిన మాటలకు ప్రజలే చెప్పులు చూపిస్తారన్నారు. మాటలు సరిగా మాట్లాడకుంటే, పద్దతి మార్చుకుంటే, రాష్ట్ర ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చే ప్రమదం కనిస్తోందన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 11-07-2023

## రష్యాతో ముందడుగు....

రెండు దశాబ్దాలుగా ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచంలో అన్ని దేశాలు ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటున్నాయి. కాబట్టి ఎక్కడ ఏ దేశంలోనైనా చిన్న సమస్య వచ్చినా మొత్తం ప్రపంచం తల్లడిల్లుతున్నది. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా అనేక ఒడిదుడుకులను చవి చూస్తున్నది. ప్రపంచ దేశాలు మన దేశంపైన కొన్ని ఒత్తిడులు తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ, మన ప్రభుత్వం దేశ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఒత్తిడులకు లోనుకాకుండా, రష్యాతో పలు వాణిజ్య వర్తక సంబంధాలు కొనసాగించడం మంచి నిర్ణయం. దీంతో మన విదేశీ నిల్వలు మరింత క్షీణించకుండా ఉన్నాయి. 2022 జనవరి నుంచి మునుపెన్నడూ లేని విధంగా రష్యాతో అనేక దిగుమతులు ఎక్కువగా, సరసమైన ధరలకు మనకు లభిస్తున్నాయి.జనవరి నుంచి మే వరకు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు 286 శాతం పెరిగాయి. అంటే, 1,586 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన దిగుమతి జరిగింది. అదే సమయంలో బొగ్గు దిగుమతి 345 శాతం పెరిగి సుమారు 739 మిలియన్ అమెరికన్ డాలర్ల దిగుమతి జరిగింది. ఇతర పెట్రో ఉత్పత్తులు 570 శాతం పెరిగి సుమారు 889 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. ఇక ప్రాజెక్టు గూడ్స్ దిగుమతులు 53 శాతం పెరిగి 244 మిలియన్ అమెరికన్ డాలర్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ 178 శాతం పెరిగి 242 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. గత 2021 సంవత్సరంతో పోలిస్తే, రష్యాతో భారత్ దిగుమతులు రెండు శాతం నుంచి ఏడున్నర శాతం పెరిగాయి. అదే సందర్భంలో కువైట్, నైజీరియా నుంచి మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఐదు నెలలుగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా యూరప్ ఖండంలో నాటో సభ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థలు రష్యాపై అనేక తీవ్రమైన ఆంక్షలు విధించాయి. అభివృద్ధి చెందిన చాలా దేశాలు ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచి ఈ యుద్ధం మరికొన్ని రోజులు సాగే విధంగా సహకరిస్తున్నాయి. అంతేకానీ, యుద్ధం నివారించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయడం లేదు. ఈ యుద్ధం రెండు కూటములు మధ్య జరుగుతున్న యుద్ధం అంతర్గత ఆధిపత్య పోరుగా విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సందర్భంలో రష్యాతో పాటు చైనా ఆర్థిక వ్యవస్థ బలహీనపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆధిపత్య పోరులో భాగంగా ఈ అభివృద్ధి చెందిన దేశాలన్నీ ప్రపంచ ఆర్థిక సామాజిక వ్యవస్థలో అనేక మార్పులకు, ఒడుదుడుకులకు కారణమవుతున్నాయి. ఈ ఐదు నెలలు అనగా జనవరి నుంచి మే వరకు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు 286 శాతం పెరిగాయి. అంటే, 1,586 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన దిగుమతి జరిగింది. అదే సమయంలో బొగ్గు దిగుమతి 345 శాతం పెరిగి సుమారు 739 మిలియన్ అమెరికన్ డాలర్ల దిగుమతి జరిగింది. ఇతర పెట్రో ఉత్పత్తులు 570 శాతం పెరిగి సుమారు 889 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. ఇక ప్రాజెక్టు గూడ్స్ దిగుమతులు 53 శాతం పెరిగి 244 మిలియన్ అమెరికన్ డాలర్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ 178 శాతం పెరిగి 242 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. 2021 సంవత్సరంతో పోలిస్తే, రష్యాతో భారత్ దిగుమతులు రెండు శాతం నుంచి ఏడున్నర శాతం పెరిగాయి. అదే సందర్భంలో కువైట్, నైజీరియా నుంచి మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా గత సంవత్సరం నైజీరియా నుంచి దిగుమతులు 5.1 శాతం ఉండగా నేడు 3.3 శాతానికి తగ్గాయి. కువైట్ నుంచి గత సంవత్సరం దిగుమతులు 5.1 శాతం ఉండగా, ప్రస్తుతం 2.9 శాతానికి తగ్గాయి. మొత్తంగా గత సంవత్సరం రష్యా నుంచి మనం చేసుకున్న దిగుమతులు కేవలం ఒక శాతం నుంచి రెండు శాతం మధ్యన ఉండగా, ప్రస్తుతం నాలుగు శాతానికి పెరిగాయి. దీనికి కారణం ప్రపంచ దేశాల కంటే రష్యా మనకు తక్కువ ధరలకు సరఫరా చేయడం, మన రూపాయి మారకం ఆధారంగా వ్యాపారం చేయడానికి సుముఖత వ్యక్తం చేయడం. చైనాతో మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. గత సంవత్సరంలో 15 శాతంగా ఉన్న వివిధ రకాల వస్తువుల దిగుమతులు నేడు 12 శాతానికి పడిపోయాయి. గతంలో మన దేశానికి రష్యా దిగుమతులు చేసే క్రమంలో 20వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం ఆరవ స్థానానికి చేరుకుంది. ఈ పెరుగుదల అంతా ఈ సంవత్సరం ఏప్రిల్ మే నెలలలోనే జరిగిన వాణిజ్య వర్తక సంబంధాలు ఆధారంగా నిర్ధారించినదే. ప్రస్తుతం మన దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రష్యాతో దిగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయి. అదే సందర్భంలో మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అనేక రంగాలలో రష్యా మనకు ఆర్థిక, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించింది. మన దేశ పాలకులు కూడా సమస్యల పరిష్కారానికి చర్చలే మార్గమని చెబుతున్నారు. కావున రష్యా-ఉక్రెయిన్ దేశాలు అంతర్జాతీయ శాంతి ఒప్పందాలకు లోబడి ప్రపంచ పౌరుల సంక్షేమం కోసం సాధ్యమైనంత త్వరగా యుద్ధానికి ముగింపు పలకాలని కోరుకుందాం. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు, ఉభయ దేశాల శ్రేయస్సు కోరే దేశాలు ఈ యుద్ధం ముగించడానికి ముందుకు రావాలని ఆశిద్దాం.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.



కర్నూలు జూలై 10 విభారె న్యూస్.స్పందన కార్యక్రమానికి 122 ఫిర్యాదులు.స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన

**- జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్.**

జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1)చెన్నై కి చెందిన నిప్పి కంపెనీ పేరుతో హోమ్ నీడ్స్, కిచెన్, ఎలక్ట్రానిక్ తదితర వస్తువులు ఇస్తామని చెప్పి డిస్ట్రిబ్యూటర్ల నుండి డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలు, దేవనగర్ కు చెందిన వెంకటనారాయణ ఫిర్యాదు చేశారు. 2) రెవిన్యూ డిపార్ట్‌మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక మహిళ డబ్బులు తీసుకోని మోసం చేసిందని పత్తికొండకు చెందిన జాకీర్ హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 3) కర్నూలు డిఈఓ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నాగరాజు అనే వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశాడని ఎమ్మిగనూరు కు చెందిన ప్రతాప్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 4) మా కుమారునికి డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని ఇద్దరు వ్యక్తులు మోసం చేశారని ఆలూరు కు చెందిన నర్సిరెడ్డి ఫిర్యాదు చేశారు. 5) శ్రీరామ్ ఫైనాన్స్ లో ఒక వ్యక్తి ష్యూరిటీ ఇప్పించుకుని డబ్బులు తీసుకుని కంతులు కట్టకుండా మోసం చేసి బొంబాయికి వెళ్ళి పోయాడని కౌతాళం కు చెందిన పాఠశాల అధ్యాపకుడు భీమన్న ఫిర్యాదు చేశారు. 6)నాకు పెళ్ళికానుక గా మా అన్న ఇచ్చిన పొలాన్ని ఇవ్వాలని అన్న కుమారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మిగనూరు, బనవాసి గ్రామానికి చెందిన బజారమ్మ ఫిర్యాదు చేశారు. 7)కుమారులు పట్టించుకోవడం లేదని, అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన లింగమ్మ ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు,లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,సిఐలు పాల్గొన్నారు.

## కుందూ నది కాలుష్యానికి కారకులైన పరిశ్రమ యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలి

**--- స్పందనలో వినతి**



నంద్యాల మా ప్రతినిధి జూలై 10 :- నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం వివిధ సంఘాల నాయకులు స్పందన లో అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులుముద్దుగాళ్ళ సుధాకర్ రామచంద్రుడు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కరీం బాషా, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుబందెల ఓబులేసుబీసీ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డేసుబ్బారాయుడు,ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్.రియాజ్,విద్యార్థి నాయకులు రవీంద్ర నాయక్, జిల్లా. నాయకులు నవీన్,రఘు లు మాట్లాడుతూ, గత 3 రోజులు నుండి నంద్యాల లో ఉన్నటువంటి ఆల్కహాల్ పరిశ్రమ నుండి వ్యర్థరసాయనాలు కుందూ లో కలవడం వల్ల లక్షలాది చేపలు చనిపోవడం జరిగిందని అన్నారు. దీని నష్టం అంచనా దాదాపు గా 10లక్షలు రూపాయలు, అలాగే నీరు పూర్తిగా కలుషితం అయి దుర్వాసన వస్తున్నాయని దీనివల్ల కుందూ నది తీరప్రాంతాలు సాగుకు తాగడానికి,ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం వుందన్నారు. ఈ కుందూ నది కింద లక్ష ఎకరాలు సాగు చేసుకుంటున్నారు, అలాగే పశు సంపద ఇతర జీవనోపాధి కి తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది.ఇప్పటికే ఆ నది పైన జోల దొరాశి దగ్గర మరియు రాజోలి దగ్గర రిజర్వాయర్ లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినీది. ఇలాంటి తరుణం లో నీటి కాలుష్యం వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గతం లో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగిన పొల్యూషన్ అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని జిల్లా ముఖ్యమైన అధికారులు గాని పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే సంబందిత పరిశ్రమ లా పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా డీ ఆర్ ఓ పుల్లయ్య గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కోయిలకుంట్ల ప్రజా సంఘాల నాయకులు సుబ్బారాయుడు, రమేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## బెలగల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న.



బెలగల్ జులై 10 విభారె న్యూస్.మండల పరిధిలోని సి బెళగల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ ఈ లింగన్న తానే స్వయంగా వెళ్లి నలుగురు విద్యార్థులను సి బెళగల్ బీసీ హాస్టల్ వార్డెన్ రమేష్ తో మాట్లాడి చేర్పించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు జీవనాధారం కొరకు నిత్యం వలస బాట పడతారని వారి పిల్లలను చదివించుకోలేని పరిస్థితిలో కన్వీనర్ తల్లిదండ్రులకు నచ్చజెప్పి సి బెళగల్ బీసీ హాస్టల్ లో చేర్పించినట్లు కన్వీనర్ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బి జనార్ధన్ బి నాగేంద్ర హరి కృష్ణ ఆంజనేయ కన్వీనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్నకు చెబుదాం

**- స్పందన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి**

**---జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య**

నంద్యాల మా ప్రతినిధి జూలై 10 విభారె న్యూస్ :-జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీకి పెండింగ్ లో ఉన్న రిక్వెస్ట్ లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, ఇతర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి నంద్యాల, శ్రీశైలం, బనగానపల్లి, దొర్నిపాడు డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు తదితర మండలాల్లో అధికంగా పెండింగ్ వున్న సర్వీస్ రిక్వెస్ట్ లను వెంటనే క్లియర్ చేసి నివేదికలను అప్లోడ్ చేయాలని నియోజకవర్గ అధికారులు, సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు సంబంధిత అధికారులు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరై ఇంకా ప్రారంభించిన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు, నందికొట్కూరు, బేతంచర్ల మున్సిపల్ అధికారులను ఆదేశించారు.స్పందన కార్యక్రమం అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 11 నుండి 24 వరకు నిర్వహించే కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను డిఆర్ఓ, డిఎంహెచ్ఓ ఇతర అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో 185 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి డిఆర్ఓకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## ఎస్ లింగందిన్నేలో పల్లెనిద్ర



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 10 విభారె న్యూస్:- ఆళ్ళగడ్డ మండలం యస్, లింగందిన్నే గ్రామములో ఆళ్లగడ్డ తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి సోమవారం పల్లెనిద్ర కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల నుండి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంకా ఏమేమి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, కొట్టే దస్తగిరయ్య, కొట్టే అచ్చన్న, చాకలి శ్రీనివాసులు, మార్క్ దేవరాజు, వడ్డే వేంకటేశ్వర్లు, జిలానీ తదితరులు పాల్గన్నారు.

## సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం ను విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**

కర్నూలు జూలై 10 :- సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ద్వారా "స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్స్ ఫీడ్ బ్యాక్" కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ లతో కలిసి ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ "సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం" జూలై 1 నుండి ప్రారంభం అయిందని స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కర్నూలు నగరం కు 2021, 2022 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయి కి చేరి, మంచి ప్రగతి సాధించిందని గుర్తించగలరు. ఈ పర్యాయం కూడా మీ సానుకూల స్పందనతో కర్నూలు నగరం రాష్ట్ర మరియు దేశము లో మంచి స్థానం సాధించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా 2023 సంవత్సరానికి గాను ప్రజలు వారిఅమూల్యమైన అభిప్రాయాన్ని తెలిపేందుకు "సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం" జూలై 1 నుండి ప్రారంభం అయింది అన్నారు

## జైన్ సన్యాసి హత్యకు మతం రంగు పులుముతున్న బీజేపీ : కాంగ్రెస్



బెంగళూర్ : బెళగావి జిల్లాలో జైన్ సన్యాసి ఆచార్య శ్రీ కామకుమార నంది మహరాజ్ హత్యోదంతం కలకలం రేపుతోంది. జైన్ సన్యాసి హత్యకు రాజకీయ రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత, కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే రోపించారు. ఈ హత్యపై రాష్ట్ర ప్రభుత్వ విచారణతో జైన్ వర్గీయులు సంతృప్తిగా ఉన్నారని స్పష్టం చేశారు. వ్యక్తిగత కక్షతోనే హత్య జరిగి ఉండవచ్చని, ఇందులో మత వివాదం లేదని పేర్కొన్నారు.జైన్ సన్యాసిని హత్య చేసిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించదని, కఠినంగా శిక్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపిస్తుందని, జైన్ వర్గీయులు సైతం ఈ విషయంలో సంతృప్తిగా ఉన్నారని మంత్రి తెలిపారు. బీజేపీకి ఎలాంటి అంశాలు లేకపోవడంతో ఈ హత్యకు మతం రంగు పులిమి రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.కాగా జులై 5న ఆశ్రమం నుంచి అదృశ్యమైన జైన్ సన్యాసి శనివారం చికోడి తాలూకా హిరెకోడి గ్రామంలోని బావిలో విగతజీవిగా పడిఉండటం కలకలం రేపింది. ఆయన శరీరాన్ని ముక్కలుగా కోసిన దుండగులు బావిలో పడేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నారయణ బసప్ప మడి, హసన్ దలాయత్ అనే ఇద్దరు వ్యక్తులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి హత్య జరిగిందని వారు చెబుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల డిమాండ్ చేశారు.

## ఉ.కొరియాలో ఆహార కొరత.. మరోవైపు రూ.5లక్షల మద్యంతో కిమ్ విందు..!



ఉత్తర కొరియా : ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా.. ఆ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏమాత్రం తగ్గడం లేదు. ఉ.కొరియా నియంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు యూకే రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు వెల్లడించారు. అతడు అత్యధికంగా 7,000 డాలర్లు (రూ.5లక్షలకు పైగా) విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే ఏటా 30 మిలియన్ డాలర్ల (రూ.247 కోట్లు) వెచ్చిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జనరల్ అడ్మిన్‌స్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసినట్లు వెల్లడించారు.ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం ఏటా 9.6 లక్షల డాలర్లను ఏటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగిరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాదు.. కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మా హామ్ (పోర్క్‌తో తయారు చేసేది), స్విస్ చీజ్‌ను ఉ.కొరియా దిగుమతి చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు యూకేకు చెందిన ఓ పత్రికకు వెల్లడించాడు.గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెరిగేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం తెలిసిందే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పించిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికత్స చేసే జిల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకొనేవారు.కరోనా అనంతరం ఉ.కొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్టు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం తెలిసిందే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయ్యింది.

## 'ఫెయిల్యూర్ ఆధారిత విధానం'లో చంద్రయాన్-3



బెంగళూరు: చంద్రుడిపై అడుగుపెట్టేందుకుగాను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్ 3 ప్రయోగానికి రంగం సిద్ధమైంది. జులై 14 మధ్యాహ్నం 2.35కి ఈ ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లనుంది.తాజాగా వీటికి సంబంధించిన తాజా సమాచారాన్ని అందించిన ఇస్రో.. చంద్రయాన్‌ను సరికొత్త విధానంలో రూపొందించామని వెల్లడించింది. చంద్రయాన్ 2తో పోలిస్తే చంద్రయాన్-3ని ఫెయిల్యూర్ ఆధారిత విధానంతో అభివృద్ధి చేశామని తెలిపింది.'చంద్రయాన్-2లో సమస్య ఏమిటనే విషయాన్ని పరిశీలిస్తే.. పెరామీటర్ వేరియేషన్ లేదా విభాగాలను వేరుచేసే వ్యవస్థను (ఆతిబజూవతీబతినీని) నిర్వహించే సామర్థ్యం చాలా పరిమితమే. అందుకే ఈసారి ఆ సామర్థ్యాన్ని మరింత పెంచాం. చంద్రయాన్-2ను సక్సెస్ ఆధారిత మోడల్‌లో రూపొందించగా.. చంద్రయాన్-3లో మాత్రం ఫెయిల్యూర్ ఆధారిత డిజైన్‌ను అమలు చేస్తున్నాం. ఏదైనా వ్యవస్థ విఫలమైనప్పుడు, దాన్ని ఎలా రక్షించాలనే విధానమే ఇది' అని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు.స్రో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న చంద్రయాన్-3 జులై 14న నింగిలోకి దూసుకెళ్లనుంది. సుమారు 3.84లక్షల కి.మీ సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఆగస్టు 23 లేదా 24 తేదీల్లో జాబిల్లిపై చంద్రయాన్-3 అడుగుపెట్టనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంలోని నిర్దేశిత ప్రదేశంలో ఈ రోవర్‌ను దించేందుకు ఇస్రో ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది.

## వార్నింగ్ మార్క్ దాటిన యమునా నది.. ఢిల్లీకి వరద ముప్పుపై కేజ్రీవాల్ ఏమన్నారంటే..?



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు యమునా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే వార్నింగ్ మార్క్ ను దాటిన నది నీటిమట్టం.. ప్రమాదకర స్థాయికి చేరువైంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. వర్షాలపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఢిల్లీకి వరద పరిస్థితి రాకపోవచ్చని పేర్కొన్నారు."ఇది ఒకరొనికరు నిందించుకునే సమయం కాదు. ప్రజలకు సహాయం అందించేందుకు మనమంతా కలిసి పనిచేయాలి. యమునా నదిలో నీటిమట్టం పెరుగుతుండటంతో కేంద్ర జల కమిషన్‌ను సంప్రదించాం. అయితే ఢిల్లీలో వరదలు సంభవించే పరిస్థితులు ప్రస్తుతానికి లేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే.. పరిస్థితులకు అనుగుణంగా మేం సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నీటిమట్టం 206 మీటర్లు దాటితే యమునా నది పరిసరాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తాం" అని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఢిల్లీ లో రోడ్లు కుంగిన ఘటనలపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.భారీ వర్షాల కారణంగా హతనికుండ్ బ్యారేజ్ నుంచి హరియాణా మరింతగా నీటిని విడుదల చేసింది. దీంతో యమునా నది నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న అధికారిక సమాచారం ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయానికి ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జ్ వద్ద యమునా నది నీటిమట్టం వార్నింగ్ మార్క్ (204.5 మీటర్లు) దాటి 204.63 మీటర్లకు చేరింది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నాటికి నీటిమట్టం ప్రమాదకర స్థాయి (205.33 మీటర్లు)ని దాటి 205.5 మీటర్లకు చేరే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.వరద ముప్పు పొంచి ఉండటంతో ఢిల్లీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ మంత్రి ఆతిషి యమునా నది పరిస్థితిని పర్యవేక్షించారు. ఇప్పటికే 16 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. క్విక్ రెస్పాన్స్ టీమ్, బోట్లను అందుబాటులో ఉంచారు.

## హర్యానా నుంచి భారీ వరద.. ప్రమాదకర స్థాయిలో యమునా.. పరిశీలించిన మినిస్టర్ అతిషి



న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో యమునా నదికి వరద పోటెత్తింది. వరదలు దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టాయి. భారీ వర్షాలు, వరదలతో ఢిల్లీ అంతా జలమయం అయింది. దీంతో ఢిల్లీ పబ్లిక్ వర్క్స్ మినిస్టర్ అతిషి పలు ప్రాంతాలను పరిశీలించారు. ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న యమునా నదిని ఆమె పరిశీలించి, తగు సూచనలు చేశారు. యమునా నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.గడిచిన 24 గంటల్లో ఢిల్లీలో అత్యధికంగా 153 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులో ఈ స్థాయిలో వర్షపాతం నమోదు కావడం 1982 తర్వాత ఇప్పుడే అని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. హర్యానాలోని హీరాకుండ్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో యమునా వరద పోటెత్తినట్లు తెలిపారు. 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఢిల్లీలోని ఓల్డ్ రైల్వే బ్రిడ్జి వద్ద 203.33 మీటర్ల వద్ద యమునా ప్రవహిస్తోంది. యమునా వార్నింగ్ లెవల్ వచ్చేసి 204.50 మీటర్లు. ఈ క్రమంలో అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సబ్జి మండి ఏరియాలో వెటర్నరీ హాస్పిటల్ గోడ కూలడంతో ఓ మహిళ చనిపోయింది. రోహిణి ఏరియాలో 49 ఏండ్ల ఆటో డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. అతని ఆటోపై చెట్టు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని రాజేందర్‌గా గుర్తించారు పోలీసులు. ఢిల్లీ వ్యాప్తంగా 13 ఇండ్లు నేలమట్టం అయ్యాయి.

## కరీంనగర్ జిల్లాలో విషాదం..

### దివ్యాంగుడి దారుణ హత్య



కరీంనగర్ : జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ దివ్యాంగుడిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామడుగు మండలం తిరుమలపూర్ అనుబంధం కారుపాకులపల్లిలో దివ్యాంగుడు చామంతుల కొమురయ్య (60)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్టు ఎస్సై అంజయ్య తెలిపారు.సోమవారం తెల్లవారు జామున కొమురయ్య తల్లి మల్లమ్మ నిద్ర మేలుకొని చూడగా వికలాంగుడైన కొమురయ్య చనిపోయి ఉండడం గమనించింది. విషయాన్ని తన చిన్న కొడుకుకు తెలుపడతో అతడు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రవీందర్, ఎస్సై అంజయ్య కొమురయ్య హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## జూపల్లి కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి.. రాష్ట్రానికి ఎంతో ఉపయోగం: భట్టి



హైదరాబాద్: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరడం వల్ల పార్టీకి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు.చేరిక సమయంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇవాళ బంజారాహిల్స్‌లోని భట్టి నివాసానికి జూపల్లి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబ్‌నగర్‌లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంపై భట్టితో జూపల్లి చర్చించారు.అనంతరం జూపల్లి మాట్లాడుతూ.. "కొల్లాపూర్ బహిరంగ సభకు రావాలని భట్టిని కోరాం. సభకు పార్టీ జాతీయ నేతలు కూడా రాబోతున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయి. కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కుమారుడు మేఘా రెడ్డి కాంగ్రెస్‌లో చేరతారు" అని జూపల్లి పేర్కొన్నారు.

## ఆరెస్సెస్ మాజీ చీఫ్ పై అనుచిత పోస్ట్.. దిగ్విజయ్ సింగ్ పై కేసు నమోదు



కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ పై కేసు నమోదైంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ చీఫ్ ఎంఎస్ గోవల్కర్ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్ట్ పెట్టారన్న ఫిర్యాదుతో ఆయనపై మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఇండౌర్ పోలీసు అధికారి తెలిపారు. లాయర్, ఆర్ఎస్సెస్ కార్యకర్త రాజేశ్ జోషీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దిగ్విజయ్ సింగ్ పై పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. దళితులు, ముస్లింలు, హిందువుల మధ్య చిచ్చుపెట్టేందుకు దిగ్విజయ్ సింగ్ ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.మరోవైపు ఈ ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. కాంగ్రెస్ నేతలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి, సమాజాన్ని విభజించాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. అయితే, బీజేపీ తన అధికార బలాన్ని ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందంటూ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక పుస్తకం ఆధారంగా దిగ్విజయ్ సింగ్ ఆ పోస్టు పెట్టారని తెలిపింది. ఎంత ప్రయత్నించినా బీజేపీ తమ గొంతు నొక్కలేదని స్పష్టం చేసింది.


## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద

అయిజ (జోగులాంబ గద్వాల) : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వానలకు తుంగభద్ర జలాశయాని కి వరద రాక మొదలయింది. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా కురుస్తున్న వానలకు తుంగభద్ర జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వకు చేరుకోవడంతో శనివారం వరద నీటిని దిగువకు విడుదల చేశారు.దీంతో సోమవారం టీబీ డ్యాంలోకి వరద నీటి చేరిక ప్రారంభమైంది. తుంగ, భద్ర ప్రాజెక్టుల పరీవాహక ప్రాంతాల నుంచి వరద భారీగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తుంగభద్ర బోర్డు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం



డ్యాంలోకి 17,061 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 255 క్యూసెక్కులు నమోదైంది.నీటి నిల్వ 3.911 ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. టీబీ డ్యాంకు వరద రాక ప్రారంభం కావడంతో తెలంగాణ, కర్ణాటక, ఏపీ రాష్ట్రాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు రాష్ట్రాల రైతులకు వరప్రదాయనిగా ఉన్న టీబీ డ్యాం మీదే తుంగభద్ర నదీతీర ప్రాంతాల ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారు.

## రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు



హైదరాబాద్, జూలై 9 : రానున్న ఐదు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం నుంచి 13 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వెల్లడించింది. 12,13 తేదీల్లో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, రాత్రి సమయంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని చెప్పింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల్లోపు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. మరోవైపు ఉత్తరాధి రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో కురిసే కుండపోత వర్షాలతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.

### ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం.. ఉన్నతస్థాయి కమిటీ విచారణ ప్రారంభం

హైదరాబాద్ : ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై ఉన్నతస్థాయి కమిటీ విచారణ ప్రారంభించింది. సికింద్రాబాద్‌లోని రైల్వే సంచాలన భవన్‌లో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది నుంచి వివరాలను కమిటీ సేకరిస్తోంది. రెండు రోజుల పాటు వివరాలు సేకరించనున్నారు. ప్రమాదామా..? కుట్ర..? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రమాదంలో సామాగ్రి కోల్పోయిన ప్రయాణికుల వివరాలు కూడా సేకరిస్తున్నారు.ఈ నెల 7వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా పగడిపల్లి ? బొమ్మాయిపల్లి మధ్య ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న రైల్లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి, 5 బోగీలు పూర్తిగా, ఒక బోగీ పాక్షికంగా దగ్ధమైన విషయం విదితమే.

# స్వర్ణలతలో ఎన్ని కళలో...

విశాఖపట్టణం, జూలై 10, స్వర్ణలత వెనక ఎవరో ఉన్నారు.. ఏదో ఒక పెద్ద చెయ్యి ఆమెను కాపాడుతోంది.. పోలీస్ అండ్ నాన్‌పోలీస్ సర్కిల్స్ ఇలా అనుమానిస్తూనే ఉన్నాయి. ఒక ఎంపీ స్థాయి మనిషి స్వర్ణలత అడుగులకు మడుగులొత్తుతూ ఉన్నారట. అందుకే? ఆమె ఎన్నో స్టేషన్లలో ఎన్నో సెటిల్‌మెంట్లు చేసినట్టు ప్రాథమిక సమాచారం ఉన్నా విచారణ దాకా వెళ్లలేదు. ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కాబట్టి ఆమెకి సివిల్ ఇష్యూస్‌తో సంబంధం లేదు. లా అండర్ ఆర్డర్‌తో లింకుల్లేవు. కానీ? నగరంలో పొలిటీషియన్లతో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకుని వాళ్లకు అవసరమైన పనులు చేసిపెడుతూ తనక్కావల్సింది తాను స్వీకరిస్తూ దర్జాగా నడిపింది పోలీసుద్యోగం. కొన్ని కేసుల్లో నేనే టాస్క్‌ఫోర్స్ సీఐ అని చెప్పి లాండ్ సెటిల్‌మెంట్స్ చేసి? అవి స్టేషన్ దాకా రాకుండా అక్కడికక్కడే ముగించినట్టు ఆరోపణలు. కొంతమంది సీఐలు సివిల్ మేటర్స్‌లో వాళ్లు వెళ్లకుండా ఈవిడకు యూనిఫామ్ వేసి? సెటిల్మెంట్లు కానిచ్చుకునేవాళ్లట.ఇటీవల విశాఖలో సెన్సేషన్ క్రియేట్ చేసిన కిడ్నాప్ కేసులో కూడా స్వర్ణలత మార్క్ ఆఫ్ చేతివాటం ఉందట. కిడ్నాప్ జరిగినప్పుడు మూడు రోజులు బందీలుగా ఉన్నా? రెండోరోజే సమాచారం అందుకుని వాళ్ల ఫోన్లు ట్రాక్ చేసి, ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దగ్గర దాచిపెట్టినట్టు తెలుస్తోంది. ఇది డిపార్ట్‌మెంట్ పరంగా పెద్ద అఫెన్స్. ఐనా? నన్నెవడ్రా ఆపేది అంటూ రెచ్చిపోయిందట మేడమ్ స్వర్ణలత.మేడమ్ స్వర్ణలత అడ్డంగా దొరికేసింది అనే బ్రేకింగ్ న్యూస్ బైటికి రాగానే? ఆమెనే నమ్ముకున్న కొన్ని పొలిటికల్ శాల్తీలు తమతమ ఐక్యూలకు పదును పెట్టుకున్నారు. ఎలాగైనా స్వర్ణలతను కాపాడాల్సిందే అంటూ ప్రభుత్వ పెద్దలపై వత్తిడి తెచ్చేశారు. వీళ్ల లాబీయింగ్ అమరావతి దాకా నడిచినట్టు తెలుస్తోంది. స్వర్ణలతను గనుక లోపలేస్తే విశాఖ పరువూ ప్రతిష్ట మంట గలుస్తుంది.. పోలీసోళ్ల కిరీటాలు కూడా కిందపడిపోగలవ్.. అంటూ బ్లాక్‌మెయిలింగ్ కూడా జరిగింది.ఎవరినైనా రిమాండ్‌కు తీసుకెళ్లే సమయంలో ఫిట్‌నెస్ టెస్టు చేస్తారు. ఇది రొటీన్ ప్రాసెస్. ఆస్పత్రిలో జరిగే ఈ ప్రాసెస్‌ని కూడా మేనేజ్ చేసిందట స్వర్ణలత. మిగతా ఏ రిమాండ్ ఖైదీకి జరపని ప్రెగ్నెన్సీ టెస్టు, రేడియేషన్ టెస్టు లాంటివి కూడా చెయ్యించుకునేలా మాయ చేసిందట. ఈవిధంగా ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉంటూ జైలు జీవితాన్నుంచి తప్పించుకోవాలన్నది ఆమె పన్నాగం. ఇందుకోసం సన్నిహిత రాజకీయ పరిచయాల్ని యదేచ్ఛగా వాడుకుంది. ఆస్పత్రి ఎపిసోడ్ తర్వాత కూడా హైడ్రామా కంటిన్యూస్. స్వర్ణలతపై పెట్టిన కేసుల తీవ్రత తగ్గించేలా అన్ని కార్నర్స్ నుంచి పోలీసులకు ప్రెజర్. నాన్‌బెయిలబుల్ కాదు బెయిలబుల్ కేసులు పెట్టండి అంటూ ఫోన్లొచ్చాయట. రెండువేల నోట్ల కథలో కథానాయకురాలు ఈ స్వర్ణలతే ఐనా.. ఆమె పేరును ఏ4గా రాయబోయారు. ఇలా అడుగడుగునా ఉన్నతాధికారులకి చుక్కలు చూపించింది స్వర్ణలత మార్క్ ఆఫ్ మేజిక్.కానీ.. 386 ఐపీసీ పెట్టాల్సిందే, పదేళ్లలు ఆమె జైల్లో ఉండాల్సిందే అని డీజీపీ ఆఫీసు నుంచి రివర్స్‌లో ప్రెజరొచ్చింది. ఇటువంటివాళ్లను ఎక్కడికక్కడ ఏరిపారేస్తేనే సభ్య సమాజానికి మనమొక మంచి మెసేజ్ ఇచ్చినట్టు..! అని అల్టిమేట్‌గా ఒక డెసిషన్‌కొచ్చేసింది ఖాకీ శాఖ. స్వర్ణలత లాంటి వాళ్లకు తగిన శాస్తి జరగాల్సిందే అనేది కమిషనరాఫ్ పోలీస్ వాదన కూడా. స్వర్ణలత

ఫ్యామిలీ హిస్టరీ మాత్రం చాలా డిఫరెంట్. స్వర్ణలత మేనరిజంతో ఆమె కుటుంబానికి పోలికే లేదు. ఆమె భర్త బరోడా యూనివర్సిటీలో ప్రొఫెసర్. ప్రస్తుతం వైస్ ఛాన్సలర్ రేసులో ఉన్నాడు. స్వర్ణలత తమ్ముడైతే విజయనగరంలో పేరుమోసిన డాక్టర్. సొంత ఆస్పత్రి కూడా ఉంది. ఇంత గొప్ప నేపథ్యమున్న కుటుంబం పరువును కూడా మంటగలిపేసింది స్వర్ణలత. గ్లామర్ మీద మోజు? సంపాదనపై యావ? రాజకీయ పరిచయాల కోసం తాపత్రయం.. అన్నీ కలిసి.. తానేసుకున్న యూనిఫామ్ పరువును కూడా తీసేసింది.లోపల ఫ్రస్ట్రేషన్ పెరిగి స్వర్ణలత కనుక నోరు తెరిస్తే? బైట చాలామందికి తడిసిపోవడం ఖాయం., కొందరు ముఖ్యమైన రాజకీయ నేతల బాగోతాలు బైటపడబోతున్నాయ్.. అనే చర్చ కూడా విశాఖలో జోరుగా జరుగుతోంది. పోలీసాఫీసర్‌గా స్వర్ణలత ఎపిసోడ్.. ఇంకా ఎన్నెన్ని వంకర్లు తిరుగుతుందో చూడాలి మరి. స్వర్ణలతకు ఈ నెల 21 వరకు రిమాండ్ విధించింది కోర్టు. స్వర్ణలతతో పాటు మరో నలుగురికి రిమాండ్ విధించింది.

# ఆనంకు ఆనంతోనే చెక్

నెల్లూరు, జూలై 10, ల్లూరు జిల్లా రాజకీయాలను ఆనం కుటుంబాన్ని దూరం చేసి చూడలేం.. జిల్లా రాజకీయాల్లో చేరపలేని ముద్ర ఆనం కుటుంబానిది.. స్వర్గీయ ఏసీ సుబ్బారెడ్డి మొదలు, ఆనం వెంకటరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి.. ఇలా ఆ కుటుంబం పేరు ప్రస్తావన రాగానే దశాబ్దాల రాజకీయ చరిత్ర చర్చకు వస్తుంది. 80 సంవత్సరాల రాజకీయ చరిత ఆనం కుటుంబానికి ఉంది.. వివేకానందరెడ్డి సోదరులు ఆనం రామనారాయణ రెడ్డి, మరో ఇద్దరు సోదరులు.. ఈ ఇద్దరూ కవలలు.. జయకుమార్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి.. ఆనం వివేకా జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పిన రోజుల్లో రాష్ట్ర స్థాయిలో తమ్ముడు రామనారాయణ రెడ్డి ఉంటే.. మరో ఇద్దరు తమ్ముళ్లు జయ, విజయ్ లు ఆనం రాజకీయ కోటకు సింహపురి ద్వార పాలకులు లాంటి వారు అనే పేరుంది. అలాంటిది వివేకానందరెడ్డి మరణం తర్వాత పరిస్థితి మారిపోయింది. ఆనం వివేకా మరణం తర్వాత అప్పటిదాకా టిడిపిలో ఉండి.. 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు.. అంతకంటే ముందే ఆనం విజయ్ కుమార్ రెడ్డి వైసీపీలో చేరారు. మరో సోదరుడు జయ కుమార్ రెడ్డి మాత్రం టిడిపిలోనే ఉన్నారు.వైసీపీలో చేరిన రామనారాయణ రెడ్డి కి వెంకటగిరి అసెంబ్లీ నుంచి పోటీ చేసే అవకాశం దక్కింది. ఎమ్మెల్యే అయ్యారు.. తర్వాత కొద్దిరోజులకు విజయ్ కుమార్ రెడ్డి సతీమణికి నెల్లూరు జిల్లా జడ్పి చైర్మన్ అవకాశం ఇచ్చింది అధిష్టానం. కానీ మోస్ట్ సీనియర్ అయిన తనకు సరైన గుర్తింపు దక్కలేదన్న అసంతృప్తి ఆనం నోట అప్పుడప్పుడు ఆరోపణలు రావడం.. ఇలాంటి చోట ఉండలేమన్న అభిప్రాయంతో పార్టీని వీడారు.. వీడిన ఆనం ఆత్మకూరు నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు.. అలాగే జిల్లాలో మొదలైన నారా లోకేష్ యువగళం లో కీలక పాత్ర పోషిస్తున్న రామనారాయణ రెడ్డి జగన్ పై తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అలాగే జిల్లాలో పది స్థానాల్లో వైసీపీని ఓడించేందుకు.. ముఖ్యంగా నెల్లూరు సిటీ లో వైసీపీని ఓడించి తీరుతానన్న శపథం చేశారట..కాగా.. నెల్లూరు సిటీ నుంచి మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. ఈ క్రమంలో ఆనం అనిల్ పై అనేక సందర్భాల్లో సంచలన ఆరోపణలు చేశారు.. అనిల్ కూడా ఆనం రామనారాయణ రెడ్డికి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.. ఆనం రామనారాయణ రెడ్డి తొలిసారిగా తన రాజకీయ జీవితాన్ని నెల్లూరు సిటీ నుంచే మొదలుపెట్టారు. 1983లో ఇక్కడి నుంచి పోటి చేసి గెలుపొందారు. ఆతర్వాత జిల్లాలో రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో పోటీ చేసి గెలిచారు.

# నరేంద్ర వర్సెస్ రోశయ్య




గుంటూరు, జూలై10, గుంటూరు జిల్లా పొన్నూరులో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేగా పరిస్థితి మారింది. సాక్షీ భావన్నారయణ స్వామి భూములకు సంబంధించి ఇద్దరి మధ్య నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పొన్నూరుకు అతి సమీపంలో ఉండే ఈ ఆలయ భూములను ఆలయ ట్రస్టు బోర్డు ఆటో నగర్ కు కేటాయిస్తూ తీర్మానం చేసింది. దీంతో ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై ఆలయ భూముల్లో అవినీతికి పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కిలారి రోశయ్య సాక్షీ భావన్నారయణ స్వామి గుడిలో ప్రమాణం చేశారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు.అయితే అంతటితో ఆ వివాదం ఆగడంలేదు. తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌పై ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఉండి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరుకు ఏమీ చేయలేదని వ్యాఖ్యానించారు. ధూళిపాళ్ల పాడి రైతుల పేరుతో వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఆలయ భూమిలో ధూళిపాళ్ల తండ్రి పేరుతో కాలనీ చేశారని చెప్పారు. 870 ఎకరాలను 270 ఎకరాలకు తీసుకొచ్చారని మండిపడ్డారు. భూమి లేకనే ఆటోనగర్ ఏర్పాటు చేయాలనుకున్నామన్నారు. భూమి విభజిస్తూ దేవాదాయశాఖనే ప్రతిపాదించిందని చెప్పారు. ఆరోపణలు మానకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.అయితే ఇందుకు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కూడా స్ట్రాంగ్‌గానే కౌంటర్ ఇచ్చారు. కలియుగ హరిశ్చంద్రుడు కిలారి రోశయ్య అని సెటైర్లు వేశారు. ఆటో నగర్ కోసం చేసిన తీర్మానాన్ని విభజించారని ఆయన ఆరోపించారు. షాపింగ్ కాంప్లెక్స్ కోసం జీవో ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఒకే నెంబర్ పై రెండు ఆర్డర్లు ఎందుకు వచ్చాయని నిలదీశారు. మోసం చేసి కాంప్లెక్స్ కోసం తీర్మానం చేశారని ధూళిపాళ్ల ఆరోపించారు.

# ౨౦ ఏళ్ల నుంచి నిరంతరాయం..

విజయవాడ, జూలై 10, కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం. తిరుమల గిరులపై శ్రీమహావిష్ణువు.. వేంకటనాథుడిగా భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కలియుగదైవంగా కీర్తింపబడుతున్నాడు. ప్రతి హిందువు కల శ్రీవారిని దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకోవడం. అందుకనే తమకు వీలైనప్పుడల్లా.. తిరుమలకు వెళ్లి.. స్వామివారి దర్శనం చేసుకుంటారు. దర్శనానంతరం.. శ్రీవారి భోజనాన్ని మహా ప్రసాదంగా భావించి స్వీకరిస్తారు. కొండపై ఉన్నన్ని రోజులు ఉచితంగా లభించే ఈ భోజనం చేయడానికి ఇష్టపడతారు. ఎంతో రుచికరంగా ఉండే ఈ భోజనం వెనక.. అనేకమంది స్వామి వారి సేవకుల శ్రమ దాగి ఉందితిరుమల కొండపై శ్రీవారిని రోజుకి దాదాపు డెబ్బై ఐదు వేల నుండి లక్ష మంది భక్తులు దర్శనం చేసుకుంటారని అంచనా.. మరి ఇంత మంది భక్తులకు రోజూ.. అన్నదానం చేయడం అంటే.. అది ఒక్క శ్రీవారికి సాధ్యమేమో.. అది కూడా భారీ ఎత్తున జరిగే ఈ అన్నదానము రుచిగా శుచిగా చేయడం విశేషం. తిరుమలలో నిత్యాన్నదానం 1983లో మొదలు పెట్టారు. ఈ కార్యక్రమం నేటి వరకు అప్రతిహంగా సాగుతూనే ఉంది.తిరుమలలో ఒక్కరోజుకి జరిగే ఉచిత అన్నప్రసాద ఖర్చు సుమారు రూ. 35 లక్షలు ఉంటుందని అంచనా. అన్నప్రసాదం కోసం ఏడాదికి ఒకసారి.. బియ్యం భారీ మొత్తంలో స్వామి వారి డబ్బులతోనే కొనుగోలు చేస్తారు. మరి అంతమందికి అన్నంతో పాటు.. కూర, పప్పు, సాంబారు, పెరుగుని వడ్డిస్తారు.. మరి వేలాది మంది భక్తులకు సరిపడా కూరలు వండాలంటే.. రోజుకి ఎన్ని కూరగాయలు కావాలి. మరి భారీ సంఖ్యలో కూరగాయలు తిరుమలకి ఎలా చేరతాయని ఎప్పుడైనా ఆలోచించారా..తిరుమలలో నిత్యాన్నదానానికి వెళ్లే కూరగాయలు మొత్తం కేవలం ఒక తొమ్మిది మంది మహా భక్తుల సంకల్పంతో ఎన్నో సంవత్సరాల నుండి పూర్తిగా ఉచితంగా వెళ్తున్నాయన్న సంగతి తెలుసా.. అది కూడా ఈ తొమ్మిది మంది భక్తులు కూడా మన దక్షిణ భారతదేశం వారే. ఆంధ్రపదేశ్ లోని విజయవాడ, పలమనేరు, మదనపల్లె, కర్ణాటక లోని చింతామణి, చిక్బల్లాపూర్,

## వెంకన్నకు బెజవాడ నుంచి కూరలు

తమిళనాడులోని కోయంబెడు , తిరుప్పూర్ ప్రాంతాలకి చెందిన భక్తులు తిరుమల క్షేత్రానికి నిత్యాన్నదానం కోసం కూరగాయలను సమర్పిస్తున్నారు. ఈ తొమ్మిది మంది భక్తులు తమ తమ ప్రాంతాల్లో పండే వివిధ రకాల కూరగాయలు పెంచుతున్న రైతుల వద్దకు వెళ్ళి కూరగాయలు సేకరిస్తారు. ఇలా సేకరించిన కూరగాయలను.. ఒకచోటికి చేర్చి, వాటిని తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన కూరగాయల ట్రక్ లోకి ఎక్కించి తిరుమలకి పంపిస్తారు. ఇలా ఒక్కొక్కొ ట్రక్ లో 10 టన్నుల కూరగాయలు తిరుమలకి చేరుకుంటాయి. ఇలా కూరగాయలను తిరుమల కొండకు చేర్చడానికి ఒకొక్క ట్రక్ పంపడానికి కనీసం లక్ష నుండి లక్షన్నర రూపాయల ఖర్చు అవుతుంది. రవాణా చార్జీలను కూడా ఈ తొమ్మిది మంది.. తమ ప్రాంతాలకు చెందిన భక్తుల నుంచి సేకరిస్తారు. నెలలో ఒక ప్రాంతం నుండి కనీసం రెండు ట్రక్కుల కూరగాయలు వెళ్తాయి. అయితే ఈ కూరగాయల సంఖ్య.. స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్యను బట్టి మారుతూ ఉంటుంది.విజయవాడ లోని శ్రీవారి భక్తుడు శ్రీనివాస్ సంకల్పంతో, 2014 లో మొదలైన కూరగాయల పంపిణీ కార్యక్రమం.. నేటికీ నిరాటంకంగా నడుస్తోంది. ఈ ప్రాంతంలోని శ్రీవారి భక్తులు వెంకటేశ్వర భక్త సమాజంగా ఏర్పడ్డారు. తమ ప్రాంతాల రైతులని సంప్రదించి కూరగాయలు సేకరించి..స్వామివారి అన్నదానాన్ని అందజేస్తూ.. ఒక యజ్ఞంలా ఈ కార్యాన్ని నడుస్తున్నారు. ఇలా ఈ విజయవాడ ప్రాంతంలోని వారు ఇప్పటివరకు 111 ట్రక్కుల కూరగాయలు స్వామి నిత్యఅన్నదానానికి పంపించారు. ఈ కార్యక్రమానికి శ్రీవారి ప్రధాన అర్చకులు సకుటుంబ సపరివారంగా హాజరు అయ్యి విజయవాడ భక్త సమాజం వారికి తమ ఆశీస్సులు అందించారు. ఎన్ని సమస్యలు.. ఒత్తిళ్ళు ఉన్నా.. శ్రీవారికి, భక్తులకి ఎలాంటి సేవలందించడానికయినా ఈ భక్త సమాజం ముందు ఉంటుంది. ఎవరైనా ఈ మహా కార్యంలో భాగస్వామ్యులు కావాలి అనుకుంటే.. ఈ భక్త సమాజాన్ని సంప్రదించవచ్చు

# ఉత్తరాంధ్రలో టీడీపీ ముక్కులాట...

శ్రీకాకుళం, జూలై 10, ఉత్తరాంధ్రలో కీలకంగా ఉండే ఉమ్మడి విజయనగరం జిల్లా ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. అధినేతలు సైతం ఇక్కడ నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపించేవారు. రోజులన్నీ ఒకేలా ఉండవన్నట్టు రాజకీయం మారిపోయింది. 2014 ఎన్నికల తర్వాత అది స్పష్టంగా కనిపిస్తోంది. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చినా.. పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు శిబిరంలో కొందరు? ఆయనంటే గిట్టని వారు మరో శిబిరంలో చేరిపోయారు. 2014లో టీడీపీ గెలిచాక.. జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా గంటా శ్రీనివాసరావు రావడంతో.. అశోక్ అంటే గిట్టని వారు.. ముఖ్యంగా కాపు సామాజికవర్గం ఆయనకు చేరువైంది. కిమిడి మృణాళిని.. కేఏ నాయుడు, కంది చంద్రశేఖర్, కర్రోతు బంగర్రాజు, మీసాల గీత వంటి నాయకులు తరచూ సమావేశమై వేడి పుట్టించేవారు. అశోక్ గజపతిరాజు కేంద్రమంత్రిగా ఉండటం.. ఆ సమయంలో జిల్లాపై ఆయన పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో ఆ శిబిరంలోని నేతలంతా అడ్వాన్స్ అయ్యారట. గంటా వెళ్లిపోయాక అశోక్ చేతికి పగ్గాలు రావడంతో ఆ శిబిరంలోని టీడీపీ నేతలు సైలెంట్ అయ్యారు. వాళ్లంతా సమయం కోసం ఎదురు చూస్తున్న వేళ కొత్త పరిణామాలు తెరపైకి వచ్చినట్టు చెవులు కొరుక్కుంటున్నారు.ఏపీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావు.. ఉమ్మడి జిల్లాపై ఫోకస్ పెట్టారట. ఇన్నాళ్లూ కామ్‌గా ఉన్న కాపు సామాజికవర్గం నాయకులంతా ఆయనతో టచ్‌లోకి వెళ్లారట. కిమిడి కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చి.. నాగార్జునను పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిని చేయడం మొదలు పెట్టి.. నియోజకవర్గాల్లో అశోకవర్గానికి చెక్ పెడుతున్నారని ప్రచారం జరుగుతోంది. నెల్లిమర్ల, గజపతినగరం నియోజకవర్గాల్లో ఇంఛార్జులను నియమించకపోవడానికి ఆ వర్గపోరే కారణమని అభిప్రాయపడుతున్నారు.ఇక బాదుడే బాదుడు కార్యక్రమానికి విజయనగరం జిల్లాకు వచ్చిన చంద్రబాబుకు స్వాగతం పలకడంలోనూ టీడీపీలోని వర్గపోరు స్పష్టంగా కనిపించిందట. బాబుకు వెలక్కమ్ చెప్పడానికి బస్సు దగ్గరకు అశోక్ ముందే చేరుకున్నారు. తర్వాత వచ్చిన కళా వెంకట్రావు.. అశోక్‌ను కలవకుండా మరో చోట కూర్చున్నారు. కళాను చూడగానే.. జిల్లా టీడీపీ నేతలు మెల్లగా ఆయన దగ్గరకు వెళ్లారు. వర్గపోరుతో సంబంధంలేని వాళ్లకు అక్కడేం జరుగుతుందో అర్థం కాలేదట. అశోక్, కళాలను ఇద్దరికీ నమస్కారం పెట్టి దూరంగా కూర్చున్నారట తటస్థ నాయకులు.మొత్తానికి 2014 ముందు వరకు జిల్లాలో ఒక్క మాటపై నడిచిన టీడీపీ.. వర్గాలుగా విడిపోయి చెరో శిబిరంలో చేరడం చర్చగా మారింది. దీనికంతటికీ అశోక్ ఒంటెద్దు పోకడలే కారణమని కొందరు.. ఈ వర్గాల గోలేంటని మరికొందరు పరస్పరం మాటల తూటాలు దూసుకుంటున్నారు. వచ్చే ఎన్నికలు టీడీపీ కీలకంగా భావిస్తోంది. ఇలాంటి తరుణంలో వర్గాలను ఏకం చేస్తారా? దానికి పార్టీ పెద్దలు చొరవ తీసుకుంటారో లేదో చూడాలి.

# భరోసా ఇస్తున్న ఆర్బీకేలు


కర్నూలు, జూలై 9, ఇప్పటికే ఎన్నో సేవలు అందిస్తున్న ఆర్‌బీకేలు.. మరో సేవకు సిద్ధమయ్యాయి. ఇకపై పల్లెల్లో అత్యవసర సమయంలో ఆర్థిక అవసరాలనూ తీర్చనున్నాయి. అందులో భాగంగా బ్యాంక్‌లు, ఏటీఎంల పాత్రలను పోషించనున్నాయి. తక్షణ అవసరం నిమిత్తం రూ.20 వేల వరకు సమకూర్చేందుకు జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఏర్పాటు ప్రధానంగా రైతుల కోసం చేసినా ప్రజలు కూడా సద్వినియోగం చేసుకునే వెసులు బాటూ కల్పించడంతో అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరో అడుగు ముందుకేసి ఆర్థిక సేవలనూ వారి ముంగిట్లోకే తెచ్చింది. రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పటి వరకు అందుతున్న సేవలతో పాటు బ్యాంకు సేవలనూ ప్రవేశపెట్టింది. పల్లె రైతులు, ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా అవసరమైనప్పుడు ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేసింది. అందుకు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న 874 రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంక్‌ల సాయంతో 587 మంది బిజినెస్ కరస్పాండెంట్లను నియమించింది. వీరి ద్వారా రైతులకు అవసరమైన చిన్నచిన్న లావాదేవీలను బ్యాంకుల వద్దకు వెళ్లకుండా పూర్తి చేస్తోంది. సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం 5 వేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేయాలి. కానీ బ్యాంకుల విలీనంతో కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోయినా బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా రైతులు, పల్లె ప్రజల అవసరాలను తీర్చనుంది. 587 మంది బిజినెస్ కరస్పాండెంట్లు నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 874 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. వాటిలో రైతులు ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునేందుకు వివిధ బ్యాంకులకు చెందిన 587 మంది బిజినెస్ కరస్పాండెంట్లను ఏర్పాటు చేశారు. వీరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 2.47 లక్షల మంది రైతులతోపాటు ప్రజలకు కూడా ఈ సేవలు అందిస్తారు .ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ఇప్పటికే ఎన్నో సేవలు అందిస్తున్న ఆర్‌బీకేలు.. మరో సేవకు సిద్ధమయ్యాయి. ఇకపై పల్లెల్లో అత్యవసర సమయంలో ఆర్థిక అవసరాలనూ తీర్చనున్నాయి. అందులో భాగంగా బ్యాంక్‌లు, ఏటీఎంల పాత్రలను పోషించనున్నాయి. తక్షణ అవసరం నిమిత్తం రూ.20 వేల వరకు సమకూర్చేందుకు జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఏర్పాటు ప్రధానంగా రైతుల కోసం చేసినా ప్రజలు కూడా సద్వినియోగం చేసుకునే వెసులు బాటూ కల్పించడంతో అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం సంతోషకరం. మా గ్రామంలో బ్యాంకు కానీ, ఏటీఎం కానీ లేకపోవడంతో నగదు తీసుకోవాలన్నా, ఖాతాలోకి వేయాలన్నా నంద్యాలకు వెళ్లాల్సి ఉండేది. దీని వల్ల సమయం వృథా అయ్యేది. జగనన్న ప్రభుత్వం ఆర్‌బీకేల్లోనే బ్యాంకింగ్ సేవలు పెట్టడంతో ఆ బాధలు తప్పాయి. బ్యాంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. 4 కి.మీ వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే డబ్బులు తీసుకుంటున్నామంటున్నారు అధికారులు

# లారీని ఢీకొన్న కారు

## ఇద్దరికి గాయాలు..మరో ఇద్దరి పరిస్థితి విషమం

తిరుపతి ముందు వెళుతున్న లారీని కారు ఢీకొంది. నాయుడుపేట-పూతలపట్టు ప్రధాన రహదారిలోని తిరుపతి వకుల మాత గుడి సమీపంలో ఘటన జరిగింది. బెంగళూరు నుండి గుంటూరు కు నలుగురు కారులో వెళుతున్నారు.

# రోజూ ఉదయాన్నే పచ్చి మొలకలు తింటున్నారా?పచ్చి మొలకలు ఇలా తింటే మీ ఆరోగ్యానికి హానికరం, ఎలా తినాలి ఎప్పుడు తినాల




అమెరికన్ హెల్త్ ఏజెన్సీ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం, పచ్చి మొలకలను తినడం ద్వారా, మీరు తెలిసి లేదా తెలియక అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నారు. మొలకలను పోషకాహారానికి పవర్ హౌస్ అంటారు. హెల్తీ డైట్‌ని అనుసరించడానికి చాలా మంది అల్పాహారంలో మొలకలను తినడానికి ఇష్టపడటానికి ఇదే కారణం. మొలకలు తినడం వల్ల అనేక వ్యాధులతో పోరాడవచ్చని నమ్ముతారు. మొలకలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, దీని కారణంగా ఒక వ్యక్తికి ఉదయాన్నే తినడం ద్వారా ఆకలి అనిపించదు. దీనితో పాటు, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా పనిచేస్తుంది, ఈ ఎపిసోడ్‌లో, చాలా మంది ఖాళీ కడుపుతో మొలకలు తినడానికి ఇష్టపడతారు, అయితే మీకు తెలుసా, ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన ఆహారంలో లెక్కించబడే ఈ అల్పాహారం మీ ఆరోగ్యాన్ని అనేక విధాలుగా హాని చేస్తుంది. చేయగలదా? మీరు రాగి ఉంగరాన్ని ధరిస్తే, మీరు ఈ అద్భుతమైన ప్రయోజనం పొందుతారు అవును, అమెరికన్ హెల్త్ ఏజెన్సీ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం, పచ్చి మొలకలను తినడం ద్వారా, మీరు తెలిసి లేదా తెలియక అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నారు. దాని గురించి వివరంగా తెలుసుకుందాం- ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు? జూ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఈఆం) నివేదిక ప్రకారం, మొలకలు విత్తనాల నుండి పెరుగుతాయి. విటమిన్లు, ప్రొటీన్లు, ఫోలేట్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. అయితే, మొలకెత్తే ప్రక్రియలో చాలా సార్లు, ఇ.అనీశ్రీతి మరియు సాల్మోనెల్లా వంటి హానికరమైన బ్యాక్టీరియా మొలకలలో పెరగడం ప్రారంభమవుతుంది, ఇది అనేక విధాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, ఏదైనా హానికరమైన బ్యాక్టీరియా మధ్యలో లేదా వెలుపల ఉంటే, అప్పుడు మొలకెత్తుతున్న సమయంలో, వాటి సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. అంతే కాదు, మీరు ఇంట్లో మొలకలు పెంచుకున్నా, ఈ ప్రమాదాన్ని తగ్గించలేరు. అటువంటి పరిస్థితిలో, వాటి వినియోగం అనేక వ్యాధులతో మిమ్మల్ని చుట్టుముట్టేలా పనిచేస్తుంది. భోజనం చేసిన తర్వాత స్నానం ఎందుకు చేయకూడదు? ప్రమాదాలు ఏమిటి? నష్టాలు ఏమిటి? నివేదిక ప్రకారం, చాలా మందికి మొలకలు తిన్న 12 నుండి 72 గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వండిన మొలకలతో పోలిస్తే పచ్చి మొలకలు జీర్ణం కావడం కష్టం. మీ శరీరం వాటి ముడి రూపంలో విత్తనాలు మరియు చిక్కుళ్ళు నుండి అన్ని పోషకాలను గ్రహించదు. మొలకలను కొద్దిగా ఉడికించడం ద్వారా, పోషకాలు శరీరంలో సులభంగా శోషించబడతాయి. అతిసారం, విపరీతమైన కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

అదే సమయంలో, ఈ సమస్య పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలలో తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. పచ్చి మొలకలను ఎక్కువగా తినడం వల్ల అందులో ఉండే లిస్టెరియా అనే బ్యాక్టీరియా వల్ల కిడ్నీలపై చెడు ప్రభావం పడుతుంది. ఇది కిడ్నీ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. మీ రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే మరియు ముడి మొలకలను తీసుకోవడం వల్ల మీకు ఎప్పుడూ సమస్యలు ఉండకపోతే, మీరు దానిని కొనసాగించాలి. మీరు తరచుగా మీ కడుపు గురించి ఆందోళన చెందుతుంటే, కొద్దిగా ఉడికిన తర్వాత తింటే మంచిది. మొలకలు తినడానికి సరైన మార్గం ఏమిటి? పైన చెప్పినట్లుగా, మొలకలలో ఆరోగ్యానికి చాలా మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే వీటిని పచ్చిగా తినడం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఈ సందర్భంలో, మీరు వాటిని కాల్చి తినవచ్చు. దీని కోసం, ఒక బాణలిలో కొంచెం నూనె తీసుకుని, చిన్న మంటపై మొలకలను వేయించాలి. ఇలా చేయడం వల్ల ఇందులో ఉండే బ్యాక్టీరియాను చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఇది కాకుండా, మీకు కావాలంటే, మీరు వాటిని మరింత ఆరోగ్యంగా చేయడానికి 10 నుండి 15 నిమిషాలు ఉప్పు నీటిలో ఉడకబెట్టవచ్చు, ఇది బ్యాక్టీరియా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది మరియు మొలకలలో ఉండే పోషకాలు మీకు సరిగ్గా చేరుతాయి.

# భోజనం చేసిన తర్వాత స్నానం ఎందుకు చేయకూడదు? ప్రమాదాలు ఏమిటి?



స్నానం చేసిన వ్యక్తిని చూస్తే మళ్లీ స్నానం కూడా చేయాలనే సామెత మీరు వినే ఉంటారు. పుట్టిన వెంటనే తలస్నానం చేయాలంటే అరగంట తర్వాత తలస్నానం చేస్తే చెడు వాతావరణం ఉంటుందని ఇంట్లో పెద్దలు చెబుతుంటారు. ఇలా చెప్పుకుంటూనే ఇలా చెప్పడం మూఢనమ్మకం అనుకుంటాం. అయితే దీని వెనుక శాస్త్రీయ కారణాలున్నాయి. మీరు తిన్న వెంటనే ఎందుకు స్నానం చేయకూడదు? ఈ విధంగా స్నానం చేయడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? ఈ అభ్యాసం యొక్క అన్ని చెడు ఆరోగ్య ప్రభావాలను వివరంగా చూద్దాం: రోజూ ఉదయాన్నే పచ్చి మొలకలు తింటున్నారా?పచ్చి మొలకలు ఇలా తింటే మీ ఆరోగ్యానికి హానికరం, ఎలా తినాలి ఎప్పుడు తినాల భోజనం చేసిన వెంటనే స్నానం ఎందుకు చేయకూడదు? రాత్రి భోజనం చేసిన తర్వాత స్నానం చేసే అలవాటు చాలా మందికి ఉంటుంది. రాత్రి 7 లేదా 8 గంటలకు భోజనం చేసి, ఆపై స్నానం చేసి రాత్రి 10 గంటలకు నిద్రించడం మంచిది. అయితే 9.30కి భోజనం చేసి 10కి స్నానం చేసి పడుకునే అలవాటు ఉంటే ఈరోజుతో ఆ అలవాటు మానేయండి. రాత్రిపూట మాత్రమే కాదు ఏ సమయంలోనైనా భోజనం చేసిన వెంటనే స్నానం చేయకూడదు. మనం ఉదయం జిమ్ లేదా వర్కౌట్‌కి వెళ్లినప్పుడు, మనకు ఆకలిగా అనిపిస్తుంది, కాబట్టి మనం ప్రోటీన్ షేక్ తాగుతాము, డ్రై ఫ్రూట్స్ తింటాము, ఆపై ఆఫీసుకి రాగానే షవర్‌కి పరిగెత్తుతాము, అవునా? ఈ అభ్యాసం మీ ఆరోగ్యానికి కూడా మంచిది కాదు. మీరు హార్డ్ వర్కౌట్ లేదా జిమ్ చేసినప్పటికీ, ఈ అభ్యాసం వల్ల శరీరానికి పెద్దగా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఈ రకమైన అభ్యాసం మన జీర్ణక్రియపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. తిన్న వెంటనే స్నానం చేయకపోతే జీర్ణక్రియపై చెడు ప్రభావం చూపుతుంది మనం తిన్న ఆహారం జీర్ణం కావడానికి అగ్ని అవసరం. మన జీర్ణవ్యవస్థ శరీరంలోని ఆహారాన్ని గ్రహించి జీర్ణం చేస్తుంది. కానీ తిన్న వెంటనే స్నానం చేస్తే శరీరం చల్లబడుతుంది. దీని వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు. దీనివల్ల అజీర్తి, ఎసిడిటీ సమస్య వస్తుంది. శరీరంలో జీర్ణక్రియ సరిగా జరగకపోతే అది మన శరీరం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. జీర్ణక్రియ సరిగ్గా జరగకపోతే, నా బరువు పెరుగుతుంది. మీరు రాగి ఉంగరాన్ని ధరిస్తే, మీరు ఈ అద్భుతమైన ప్రయోజనం పొందుతారు తిన్న తర్వాత వేడి నీళ్లలో స్నానం చేయడం వల్ల శరీరం చల్లగా ఉండదా? అని మీరు అడగవచ్చు. అయితే ఈ తప్పు చేయవద్దు. వేడి నీటిలో స్నానం చేయడం వల్ల మీ శరీర ఉష్ణోగ్రత మరియు హృదయ స్పందన రేటు పెరుగుతుంది. పిల్లలకు తినిపించిన వెంటనే ముఖం కడుక్కోవద్దు. తిన్న తర్వాత కనీసం ఒక గంట తర్వాత స్నానం చేయండి. స్నానం చేయడమే కాదు, భోజనం చేసిన వెంటనే ఈ క్రింది వాటిని కూడా చేయకూడదు: × తిన్న వెంటనే పళ్లు తోమకూడదు జూలైలో మీ ఆరోగ్యం ఎలా ఉంటుందో తెలుసా? ఈ 5 రాశుల వారికి రిస్క్ ఎక్కువ.! రాత్రి భోజనం చేసిన తర్వాత పళ్ళు తోముకోవద్దు. తిన్న అరగంట తర్వాత పళ్ళు తోముకోవద్దు. × తిన్న తర్వాత వ్యాయామం చేయకూడదు మీరు తిన్న రెండు గంటల తర్వాత మాత్రమే వ్యాయామం చేయాలి. ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం ఉత్తమం. మీరు కొన్ని డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. కానీ ఎక్కువ తిన్న తర్వాత వ్యాయామం చేయకూడదు. తిన్న వెంటనే నడవకూడదు ఈ అభ్యాసం చాలా మందిలో సాధారణం. కానీ ఈ పద్ధతి మంచిది కాదు. తిన్న వెంటనే నడవకూడదు. తిన్న తర్వాత 30 నుండి 45 నిమిషాల తర్వాత మాత్రమే నడవండి. తిన్న వెంటనే నిద్రపోకూడదు మీరు తిన్న వెంటనే నిద్రపోకండి, ఇది ఎసిడిటీ సమస్యను పెంచుతుంది మరియు జీర్ణక్రియకు మంచిది కాదు. కాబట్టి బహిష్టు అయిన వెంటనే పడుకోకండి. అలాగే తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల బరువు పెరుగుతుంది.

# చర్మం చాలా జిడ్డుగా ఉందా? అయితే ఈ ఆయుర్వేద చిట్కాలను ప్రయత్నించండి..

ఒక్కొక్కరికి ఒక్కో రకమైన చర్మం ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్, కొందరికి ఆయిల్ స్కిన్ మరియు చాలా మంది చాలా సెన్సిటివ్ స్కిన్ కలిగి ఉంటారు. ముఖ్యంగా అన్ని కాలాల్లో కొంతమందికి జిడ్డు చర్మం సమస్యగా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో మీ చర్మం లేదా చర్మం జిడ్డుగా ఉండటమే కాకుండా వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. కానీ చింతించకండి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ఇంట్లోనే ఆయుర్వేద ఉత్పత్తులను ఉపయోగించి మీ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే, మీరు ఖచ్చితంగా మీ బెడ్ మార్చాలి! చందనం/గంధం పొడి: అర చెంచా గంధపు పొడిని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు చర్మానికి ఇది చక్కటి పరిష్కారం. అంతేకాకుండా, మొటిమలు, డార్క్ సర్కిల్ అన్ని సమస్యలు కూడా తొలగిపోతాయి. గోధుమ పిండి, నిమ్మరసం: గోధుమ పిండి, పసుపు మరియు నిమ్మరసం కలపండి. నిమ్మరసానికి బదులుగా పెరుగు కలుపుకోవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ లాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పదినిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ముఖం కాంతివంతంగా మారి జిడ్డు చర్మం తొలగిపోతుంది. గోధుమ పిండికి బదులుగా కడ్లీ పిండిని కూడా ఉపయోగించవచ్చు. చిక్‌పా పిండి కూడా జిడ్డుగల చర్మానికి అద్భుతమైన చికిత్స, కానీ కొంతమందికి, చిక్‌పా పిండిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. కాబట్టి ముందుగా వేరుశెనగ పిండి మీ చర్మానికి సరిపోతుందో లేదో చెక్ చేసుకోండి. 09ఏబీశ్రీఎ 2023 ఆదివారం రాశి ఫలాలు:వృషభం, మిథునం మరియు కుంభరాశులు కొన్ని శుభవార్తలను పొందవచ్చు, రోజువారీ జాతకం పాలు: జిడ్డు చర్మానికి పాలను అప్లై చేయడం వల్ల మరిన్ని సమస్యలు వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది తప్పు, పాలు యొక్క క్లెన్సర్ లక్షణం ముఖం యొక్క చర్మాన్ని లోతుగా రక్షిస్తుంది మరియు చర్మంలోని ఆయిల్ కంటెంట్‌ను కూడా తొలగిస్తుంది. ఇది చర్మం పొడిబారకుండా కూడా చేస్తుంది. పాలతో ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని రంధ్రాలు సెబమ్ లేదా ఆయిల్‌తో మూసుకుపోకుండా నిరోధించవచ్చు. తేనె దాదాపు ప్రతి ఒక్కరి ఇంట్లో



నెయ్యి ఉంటుంది. ఇది జిడ్డు మరియు పొడి చర్మానికి రక్షణను అందిస్తుంది. చర్మం యొక్క ఉత్తమ సహజ మాయిశ్చరైజర్ లాగా పనిచేస్తుంది. తేనెను సన్నగా ముఖానికి రాసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేస్తే ముఖంలో మెరుపు పెరగడమే కాకుండా వయసు పైబడిన మచ్చలు కూడా తొలగిపోతాయి. ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఉత్తమమైన ఔషధం. ముల్తానీ మిట్టి అన్ని రకాల చర్మాలకు చికిత్స చేయగలదు, జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముల్తానీ మిట్టిని ఒక గిన్నెలో వేసి అవసరమైనంత రోజ్ వాటర్ వేసి పేస్ట్ లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై రాసి ఆరిపోయే వరకు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే జిడ్డు చర్మం పోయి హెల్తీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం అవుతుంది. శ్రావణ మాసం ప్రాముఖ్యత, శ్రావణ మొదటి సోమవారం నాడు పూజా విధివిధానాలు.. కలబంద సహజసిద్ధమైన అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల జిడ్డు చర్మం తొలగిపోవడమే కాకుండా ముఖంలో మెరుపు పెరుగుతుంది. ముఖంపై వృద్ధాప్య గుర్తులను నివారిస్తుంది. రాత్రి పడుకునే ముందు అలోవెరా జెల్ ను ముఖానికి రాసుకుంటే చాలా మంచిది. ఈ అన్ని నివారణలతో పాటు, మరింత పోషకమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి. ఇది కాకుండా, క్రమం తప్పకుండా వ్యాయామం మరియు యోగా కూడా చర్మం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

# వర్షాకాలంలో వేధించే చర్మ, జుట్టు అలెర్జీలు.. వాటి పరిష్కారాలు

మండిపోయే ఎండాకాలం వెళ్లిపోయిన తర్వాత చల్లని చిరుజల్లుల వర్షాకాలం చాలా మందికి హాయినిస్తుంది. కానీ కొంత మందికి అనారోగ్య సమస్యలను మోసుకువస్తుంది. తడిగా ఉండే వాతావరణం వల్ల జుట్టు, చర్మ సమస్యలు తీవ్రంగా బాధిస్తాయి. దురద, దద్దుర్లు, జుట్టు రాలడం వంటి సమస్యలు వేధిస్తాయి. ఈ చర్మ సమస్యల నుంచి కాపాడుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అసలు వర్షాకాలంలో వచ్చే చర్మ, జుట్టు అలెర్జీలు ఏంటి, ఆ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో ఇప్పుడు చూద్దాం. చర్మ అలెర్జీలు డెర్మటైటిస్: చర్మ వాపును డెర్మటైటిస్ గా వ్యవహరిస్తారు. ఇది అలెర్జీలు, చికాకులు, ఇన్ఫెక్షన్లతో సహా వివిధ కారణాల వల్ల సంభవిస్తుంది. వర్షాకాలంలో, తేమతో కూడిన వాతావరణంలో బూజు పెరగడం వల్ల చర్మ వ్యాధి వస్తుంది. రోజూ ఉదయాన్నే పచ్చి మొలకలు తింటున్నారా?పచ్చి మొలకలు ఇలా తింటే మీ ఆరోగ్యానికి హానికరం, ఎలా తినాలి ఎప్పుడు తినాల ఇది దీర్ఘకాలిక చర్మ పరిస్థితి. దీని వల్ల దురద, ఎరుపు, మంట కలిగిస్తుంది. అధిక తేమ కారణంగా వర్షాకాలంలో తామర చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. 09ఏబీశ్రీఎ 2023 ఆదివారం రాశి ఫలాలు:వృషభం, మిథునం మరియు కుంభరాశులు కొన్ని శుభవార్తలను పొందవచ్చు, రోజువారీ జాతకం దద్దుర్లు: వివిధ చర్మ సమస్యల వల్ల దురద ఇబ్బంది పెడుతుంది. పుప్పొడి, మోల్డ్, ఆహారం వంటి వాటి వల్ల కలిగే అలెర్జీతో చర్మంపై దద్దుర్లు వస్తాయి. జుట్టు అలెర్జీలు చుండ్రు: జీతం పెరిగి ఆదాయం రెట్టింపు కావాలంటే.. ఈ వాస్తు చిట్కాలు పాటించండి వర్షాకాలం వచ్చిందంటే చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య చుండ్రు. నెత్తిపై దురద వల్ల పొలుసులుగా వస్తుంది. అధిక తేమ కారణంగా వర్షాకాలంలో చుండ్రు చాలా మందిని ఇబ్బందికి గురిచేస్తుంది. ఫోలిక్యులిటిస్: ఫోలిక్యులిటిస్ అంటే హెయిర్ ఫోలికల్స్ కు వచ్చే ఒకరకమైన ఇన్ఫె?7న్. ఈ ఇన్ఫెక్షన్ వల్ల తలపై అలాగే శరీరంపై చిన్న సైజులో ఉండే ఎర్రటి గడ్డలు వస్తాయి. బ్యాక్టీరియా లేదా ఫంగస్ వల్ల ఫోలిక్యులిటిస్ వస్తుంది. టినియా కాపిటిస్: ఇది తలపై వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్. ఇది దురద, ఎరుపు, చుండ్రు లాంటి స్కేలింగ్ కు కారణం అవుతుంది. చర్మ, జుట్టు అలెర్జీల నుంచి దూరంగా ఉండాలంటే.. అలెర్జీ కారకాలను నివారించాలి : వర్షాకాలంలో అలెర్జీ వస్తుందని మీకు ముందే తెలిస్తే.. అలెర్జీకి కారణమయ్యే వాటికి దూరంగా ఉండాలి. అది ఆహారమైనా కావొచ్చు లేదా పరిస్థితులు అయినా కావొచ్చు. వానలో తడిస్తే అలెర్జీ వస్తుందనుకుంటే తడవకుండా ఉండేలా జాగ్రత్త పడాలి. హ్యూమిడిఫైయర్ వాడాలి: హ్యూమిడిఫైయర్లు ఇంట్లోని గాలిని తేమగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చర్మం, జుట్టు పొడిబారకుండా ఉంచడంలో సహాయపడుతుంది. మాయిశ్చరైజర్ వాడాలి:

# తియ్యని పదార్థాలు తెగ తినేస్తున్నారా.. అయితే చర్మంపై ముడతలు రావడం ఖాయం!

చాలా మందికి తీపి పదార్థాలు అంటే చాలా ఇష్టం. ఒక్కొక్కరూ ఒక్కో స్వీట్ ను చూస్తే ఆగలేకపోతారు. వెంటనే నోట్లో వేసుకొని మింగేస్తుంటారు. ముఖ్యంగా చాలా మంది ఇంట్లో ప్రతిరోజూ స్వీట్లు తింటుంటారు. కానీ ఇది మంచి పద్ధతి కాదు. దీని వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా చర్మ సౌందర్యం తగ్గిపోతుంది. చర్మానికి తీపి పదార్థాలు ఎంతో హాని చేస్తాయి. చక్కెరతో చేసిన ఆహారాన్ని అతిగా తినడం వల్ల మొటిమలు త్వరగా వచ్చే అవకాశం ఉంది. ఆహారంలో పండ్లు, తాజా కూరగాయలు, పాలకూర, చేపలు, నట్స్, వంటివి అధికంగా తినాలి. వీటిని తరచుగా తింటే చాలా అందంగా తయారవుతారు. తీపి కోరికలను చంపుకుంటేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. తీపి పదార్థాలు ఎంత తక్కువగా తింటే అంత మంచిది. అసలు స్వీట్లు తినడం వల్ల చర్మంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మీరు రాగి ఉంగరాన్ని ధరిస్తే, మీరు ఈ అద్భుతమైన ప్రయోజనం పొందుతారు 1. మొటిమలు: ఎక్కువగా చక్కెర తినడం వల్ల శరీరంలో ఇన్ ఫ్లమ్మేషన్ పెరుగుతుంది. ఇది చర్మంపై మొటిమల రూపంలో బయటపడుతుంది. అధిక చక్కెర తీసుకోవం వల్ల ఇన్సులిన్ స్థాయిలు కూడా పెరుగుతుంటాయి. ఇది అదనపు సెబమ్ ఉత్పత్తికి కారణం అవుతుంది. ఈ సెబర్ రంధ్రాలను మూసివేస్తుంది. దీని వల్ల మొటిమలు కల్గించే బ్యాక్టీరియా పెరుగుదులకు దారి తీస్తుంది. ముఖంపై అధికంగా మొచిమలు వచ్చేస్తాయి. 2. జిడ్డు: అధిక మొత్తంలో చక్కెరను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు విపరీతంగా పెరుగుతాయి. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిలో పెరుగుదలకు దారి తీస్తుంది. పెరిగిన ఇన్సులిన్ స్థాయిలు సేబాషియన్ గ్రంథులను మరింతగా సెబమ్ ఉత్పత్తి చేసేలా ప్రేరేపిస్తాయి. ఈ అదనపు సెబమ్ వల్ల చర్మం జిడ్డుగా మారుతుంది. చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దీని వల్ల మరింత జిడ్డుగా కనిపిస్తుంది. దీని వల్ల చర్మం నిస్తేజంగా మారుతుంది. వర్షాలు ఆలస్యం.. రోడ్డు, అగ్ని ప్రమాదాలు ఎక్కువ.. భవిష్యవాణిలో హెచ్చరించిన అమ్మవారు చక్కెరతో నిండిన పదార్థాలు తనిడం వల్ల శరీరానికి చేకూరే ప్రయోజనం ఏమీ ఉండదు. కాబట్టి వారానికి ఒఖ స్వీటు తిని సంతోష పడిపోండి.




పంచదారతో చేసే స్వీట్ల కంటే బెల్లంతో చేసే పదార్థాలు తినడం వల్ల ఆనందానికి ఆనందం, ఆరోగ్యానికి ఆరోగ్యం. 3. ముడతలు: స్వీట్లలో ఉండే చక్కెర గ్లైకేషన్ అనే ప్రక్రియను బాగా ప్రోత్సహిస్తుంది. ఇక్కడ చక్కెర అణువులు చర్మంలోని కొల్లైజెన్, ఎలాస్టిన్ ఫైబర్ లతో కలుస్తాయి. దీని వల్ల ముడతలు వచ్చే అవకాశం చాలా అధికంగా ఉంటుంది. ఇది త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తుంది. స్వీట్లు తినడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు కూడా పెరుగుతాయి. పెరిగిన ఇన్సులిన్ ల ద్వారా అధునాతన గ్లైకేషన్ ఎండ్?ప్రొడక్ట్స్ నిర్మామం పెరిగిపోతుంది. ఈ ఏజ్ లో కొల్లాజెన్, ఎలాస్టిన్ ఫైబర్లను దెబ్బతీస్తాయి. దీని వల్లే చర్మంపై ఎక్కువగా ముడతలు పెరిగిపోతాయి. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఃనీశ్రీటబనిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

# అతడి పేరును కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు.. అందుకే ఇలా! వాళ్లకు మాత్రం చోటు లేదు..



చైనాలో జరుగనున్న ఆసియా క్రీడల్లో భారత పురుష, మహిళా క్రికెట్ జట్లు పాల్గొనేందుకు బీసీసీఐ అధికారిక ముద్ర వేసిన విషయం తెలిసిందే. సెప్టెంబరు 23- అక్టోబరు 8 వరకు జరుగనున్న ఈ టోర్నీకి పురుషుల విభాగంలో ద్వితీయ శ్రేణి జట్టును పంపనున్నారు. అక్టోబరు 5 నుంచి వన్డే ప్రపంచకప్ ఈవెంట్ ఆరంభం కానుండటమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత జట్టు బౌలింగ్ విభాగం కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆల్‌రౌండర్ దీపక్ చహర్‌కు తన జట్టులో తప్పకుండా స్థానం ఇస్తానని పేర్కొన్నాడు. ఈ మేరకు తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.."వెస్టిండీస్ పర్యటనకు వెళ్లే క్రమంలో సెలక్టర్లు దీపక్ చహర్ పేరును కనీసం పరిగణనలోకి కూడా తీసుకోలేదు. నిజానికి తను చాలా కాలంగా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. ఇప్పుడైతే బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కాబట్టి ఆసియా క్రీడల్లో పాల్గొనే జట్టులో అతడికి అవకాశం ఇస్తారని భావిస్తున్నా. అదే విధంగా ఉమ్రాన్ మాలిక్‌కు కూడా నా జట్టులో చోటు ఇస్తాను. దీపక్ మాదిరే వరల్డ్‌కప్ జట్టులో ఉమ్రాన్‌కు కూడా స్థానం దక్కే పరిస్థితులు కనిపించడం లేదు. కాబట్టి తను ఆసియా క్రీడల జట్టులో తప్పక ఉంటాడు. గంటకు 150 కిలో మీటర్ల వేగంతో బౌలింగ్ చేసే ఆటగాడికి ఈ మాత్రం గౌరవమైనా ఇవ్వాలి కదా! ఇక రవి బిష్ణోయి. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చహల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా.. వీరంతా ప్రపంచ కప్ జట్టులో స్థానం ఖాయం చేసుకునే జాబితాలో ముందున్న వాళ్లు. అలాంటపుడు రవి బిష్ణోయి అవకాశాలు సన్నగిల్లినట్లే కదా! కాబట్టి రవి బిష్ణోయి కూడా చైనాకు వెళ్లే ద్వితీయ శ్రేణిలో జట్టులో ఉంటే మంచిది. వరుణ్ చక్రవర్తికి మరో స్పిన్నర్‌గా నా జట్టులో స్థానం కల్పిస్తాను. గతంలో వరల్డ్‌కప్ టోర్నీ ఆడిన అనుభవం అతడికి ఉంది" అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. తన జట్టులో మూడో స్పిన్నర్‌గా మయాంక్ మార్కండే, అభిషేక్ శర్మకు పార్ట్‌టైమ్ స్పిన్ బౌలర్‌గా ఛాన్స్ ఇస్తానని తెలిపాడు.

# కెప్టెన్‌గా ధోనీ రికార్డును బద్దలు కొట్టిన బెన్‌స్టోక్స్




లీడ్స్: ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. తొలి రెండు టెస్టుల్లో ఓడి సిరీస్ కోల్పోయే ప్రమాదంలో పడ్డ ఇంగ్లిష్ జట్టు..ఉత్కంఠభరితంగా సాగిన మూడో టెస్టులో ఆసీస్‌పై మూడు వికెట్ల తేడాతో విక్టరీ సాధించింది. ఈ గెలుపుతో సిరీస్ ఆశలను ఇంగ్లాండ్ సజీవంగా ఉంచుకుంది. 251 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి 50 ఓవర్లలో ఛేదించింది. ఇంగ్లాండ్ విజయంలో కెప్టెన్ బెన్‌స్టోక్స్ హ్యారీ బ్రూక్ కీలకపాత్ర పోషించారు. తొలి ఇన్నింగ్స్‌లో స్టోక్స్ (80; 108 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 13 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించడం ద్వారా భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బెన్ స్టోక్స్ బ్రేక్ చేశాడు. ఇదీ గావస్కర్ టెస్టుల్లో 250కి పైగా లక్ష్యాన్ని అత్యధిక సార్లు ఛేదించిన జట్టు కెప్టెన్‌గా ఉన్న రికార్డు ఇప్పటివరకు ధోనీ పేరిట ఉండేది. ధోనీ సారథ్యంలో భారత్ నాలుగు సార్లు 250కి పైగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆసీస్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించడంతో ఇప్పుడా రికార్డు బెన్ స్టోక్స్ ఖాతాలో చేరింది. స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ ఐదుసార్లు 250 ప్లస్ స్కోర్‌ను ఛేదించింది. తర్వాతి స్థానంలో బ్రియాన్ లారా, రికీ పాంటింగ్ ఉన్నారు. వీరి సారథ్యంలో 3 సార్లు ఆయా జట్లు 250కు పైచిలుకు లక్ష్యాన్ని ఛేదించాయి. ఇదే మ్యాచ్‌లో హ్యారీ బ్రూక్ కూడా ఓ రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. బ్రూక్ 1058 బంతుల్లోనే ఈ మైలురాయిని అందుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ క్రికెటర్ గ్రాండ్ హోమ్ (1140 బంతుల్లో) పేరిట ఉండేది.

# నాకు నమ్మకం ఉంది.. టీమిండియాను మా జట్టు ఓడిస్తుంది: బ్రియాన్ లారా






భారత్-వెస్టిండీస్ మధ్య టెస్టు సిరీస్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. డొమినికా వేదికగా జూలై 12 నుంచి ఇరు జట్ల మధ్య తొలి టెస్టు మొదలు కానుంది. ఇప్పటికే డొమినికాకు చేరుకున్న ఇరు జట్లు తమ ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ ఫైనల్లో ఓటమి తర్వాత టీమిండియాకు ఇదే తొలి సిరీస్ కాగా.. వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో పేలవ ప్రదర్శన విండీస్‌కు కూడా ఇది మొదటి టెస్టు సిరీస్. దీంతో ఇరు జట్లు కూడా డబ్ల్యూటీసీ సైకిల్ 2023-25లో బోణీ కొట్టాలని ఉవ్విళ్లురుతున్నాయి. ఇక తొలి టెస్టు నేపథ్యంలో వెస్టిండీస్ మెంటార్ బ్రియాన్ లారా తమ జట్టుకు మద్దతుగా నిలిచాడు. జట్టులో కొంత మంది అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, వారికి మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా ఉంది అని లారా అభిప్రాయపడ్డాడు."ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా ప్రారంభమయ్యే ఈ టెస్టు సిరీస్ మాకు చాలా కీలకం. టీమిండియా ప్రపంచంలోనే అగ్రశ్రేణి జట్లలో ఒకటి. వారికి తమ స్వదేశంలోనైనా, విదేశీ గడ్డలపైనా అయినా ప్రత్యర్థిలకు మట్టి కరిపించే సత్తా ఉంది. అటువంటి టాప్ క్లాస్ టీమ్‌తో మేము తలబడబోతున్నాం. మేము అందుకు తగ్గట్టు సన్నద్ధం అవుతున్నాము. మేము ఇప్పటికే ఒక ట్రైనింగ్ క్యాంప్‌ను కూడా ఏర్పాటు చేశాం. తొలి టెస్టుకు ఇంకా మాకు కేవలం మూడు రోజుల మాత్రమే ఉంది. క్రైగ్ బ్రాత్‌వైట్ నేతృత్వంలోని యువ జట్టు భారత్‌కు పోటీ ఇస్తుందని నేను భావిస్తున్నాను. ఈ సిరీస్‌లో కొంతమంది యువ ఆటగాళ్లు తమ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. భారత్ వంటి కఠిన జట్లతో ఆడితేనే మన టాలెంట్ ఎంటో బయటపడుతుందని లారా విలేకురల సమావేశంలో పేర్కొన్నాడు. కాగా ఈ టీమిండియా సిరీస్‌తో కిర్క్ మెకెంజీ,అలిక్ అథానాజ్‌లు అంతర్జాతీయ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది. క్రైగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), జెర్మైన్ బ్లాక్‌వుడ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనాజ్, తగ్‌నరన్ చందర్‌పాల్, రకీం కార్న్‌వాల్, జాషువా డా సిల్వా, షానన్ గాబ్రియేల్, జేసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కిర్క్ మెకంజీ, రేమన్ రీఫర్, కీమర్ రోచ్, జోమెల్ వారికాన్. ట్రావెలింగ్ రిజర్వ్: టెవిన్ ఇమ్లాచ్, అకీమ్ జోర్డాన్.

# శ్రీలంకపై న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ.. సిరీస్ కైవసం




మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా కొలొంబో వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జులై 8న జరిగిన తొలి టీ20లోనూ గెలుపొందిన కివీస్ తాజాగా విజయంతో 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. బౌలింగ్‌లో లీ తహుహు (4/21), బ్యాటింగ్‌లో సుజీ బేట్స్ (52), మెలీ కెర్ర్ (33 నాటౌట్) రాణించి కివీస్‌ను గెలిపించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. తహుహుతో పాటు ఎడెన్ కార్సన్ (4-0-15-1), ఫ్రాన్ జోనాస్ (4-0-19-0) పొదుపుగా బౌలింగ్ చేయడంతో నిర్ణీత ఓవర్లలో శ్రీలంక 6 వికెట్ల నష్టానికి 118 పరుగులు మాత్రమే చేయగలిగింది. లంక ఇన్నింగ్స్‌లో హసిని పెరీరా (33), హర్షిత మాధవి (23), నీలాక్షి డిసిల్వ (22) ఓ మోస్తరు పరుగులు చేయగా.. వరుస సెంచరీలు సాధించి భీకర ఫామ్‌లో ఉన్న కెప్టెన్ అటపట్టు (2) నిరాశపర్చింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్.. సుజీ బేట్స్, మెలీ కెర్ర్‌లతో పాటు బెర్నడైన్ (24) రాణించడంతో 18.4 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. లంక బౌలర్లలో కవిశ దిల్హారి, ఇనోకా రణవీర తలో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో టీ20 జులై 12న ఇదే వేదికగా జరుగనుంది. కాగా, ఈ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్‌తో జరిగిన 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను శ్రీలంక 2-1 తేడాతో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

# కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్‌గా సునీల్ నరైన్..




అగ్రరాజ్యం అమెరికా తొలిసారిగా నిర్వహిస్తున్న ఫ్రాంచైజీ టోర్నీ మేజర్ లీగ్ క్రికెట్‌కు సర్వం సిద్ధమైంది. జూన్ 13న డల్లాస్ వేదికగా టెక్సాస్ సూపర్ కింగ్స్, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ టోర్నీ షురూ కానుంది. చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ లు ఎంఎల్‌సీలో ఫ్రాంచైజీలను దక్కించుకున్నాయి. ఐదు సార్లు ఐపీఎల్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్.. న్యూయార్క్ ఫ్రాంచైజీని దక్కించుకోగా.. సీఎస్కే మాదిరిగానే ఐదు సార్లు ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్.. టెక్సాస్ టీమ్ ను కొనుగోలు చేసింది. కోల్కతా నైట్ రైడర్స్ టీమ్ లాస్ ఏంజెల్స్ ఫ్రాంచైజీని కొనుగోలు చేయగా ఢిల్లీ క్యాపిటల్స్:.. సియాటెల్ ను దక్కించుకుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం కొనుగోలు చేసిన లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ జట్టు కెప్టెన్‌గా వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ ఎంపికయ్యాడు. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు గత కొన్ని సీజన్లగా నరైన్ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అదే విధంగా కరీబియన్ ప్రీమియర్ లీగ్, యూఏఈ టీ20 లీగ్‌లో కేకేఆర్ సొంతం చేసుకున్న ఫ్రాంఛైజీల తరపున నరైన్ ఆడుతున్నాడు. యూఏఈ టీ20 లీగ్‌లో అబుదాబి నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా కూడా నరైన్ కొనసాగుతున్నాడు. అయితే అతడి సారథ్యంలోని నైట్‌రైడర్స్ జట్టు నిరాశపరిచింది. అయినప్పటికీ అతడికి ఉన్న అనుభవం దృష్ట్యా మరోసారి జట్టు పగ్గాలు కేకేఆర్ మెనెజ్‌మెంట్ అప్పగించింది. లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ జట్టులో అతడితో పాటు లాకీ ఫెర్గూసన్, జాసన్ రాయ్ ,ఆంద్రీ రస్సెల్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు.

## హుందాగా తప్పుకుంటాడా లేక తప్పించే దాకా తెచ్చుకుంటాడా..?


వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఇకపై ఆసీస్ జట్టులో చోటు దక్కడం దాదాపుగా అసాధ్యమనే చెప్పాలి. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో ఘోరంగా విఫలమవుతూ వస్తున్న వార్నర్‌కు నాలుగో టెస్ట్‌లో చోటు దక్కదని ఆ జట్టు కెప్టెన్ కమిన్స్ పరోక్షంగా చెప్పాడు. వయసు పైబడటం, ఫామ్ లేమి, గతంతో పోలిస్తే చురుకుదనం? లోపించడం వంటి కారణాలను పరిగణలోకి తీసుకుని ఆసీస్ మేనేజ్‌మెంట్ స్టార్ క్రికెటర్‌పై వేటు వేయవచ్చు. మరి వార్నర్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకునే వరకు తెచ్చుకుంటాడా..? లేక హుందుగా యాషెస్ నాలుగో టెస్ట్‌కు ముందే రిటైర్మెంట్ ప్రకటిస్తాడా అన్న విషయంపై ప్రస్తుతం? క్రికెట్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ సాగుతుంది. వార్నర్ తన రిటైర్మెంట్‌కు ముహూర్తం ఖరారు చేసుకున్నప్పటికీ, ఇంత హడావుడిగా ఈ విషయంపై చర్చకు కారణం లేకపోలేదు. మూడో టెస్ట్‌లో ఆసీస్ ఓటమి అనంతరం వార్నర్ భార్య క్యాండిస్ సోషల్‌మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌లో క్యాండిస్.. వార్నర్ టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్‌పై సంకేతాలు ఇచ్చింది.

# రెండో రౌండ్‌లో మానస్

వింబుల్డన్ జూనియర్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ బాలుర సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్ మానస్ ధామ్నే శుభారంభం చేశాడు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ 'డ్రా'లో అడుగు పెట్టిన మానస్ ఆదివారం లండన్‌లో



జరిగిన తొలి రౌండ్‌లో 6-2, 6-4తో ప్రపంచ జూనియర్ ర్యాంకింగ్స్‌లో 47వ స్థానంలో ఉన్న హేడెన్ జోన్స్ (ఆస్ట్రేలియా)పై గెలుపొందాడు. 73 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మానస్ నాలుగు ఏస్‌లు సంధించడంతోపాటు 14 విన్నర్స్ కొట్టి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ25 మహిళల టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి సహజ యామలపల్లి రన్నరప్‌గా నిలిచింది. థాయ్‌లాండ్‌లో జరిగిన సింగిల్స్ ఫైనల్లో సహజ 4-6, 0-6తో మన చాయ సావంగ్‌కెయి (థాయ్‌లాండ్) చేతిలో ఓడిపోయింది. 65 నిమిషాలు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ఒక ఏస్ సంధించి, ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయింది.




# 'పుష్ప 2' గురించి మరో క్రేజీ ఖిలాడీ రూమర్



అల్లు అర్జున్.. సుకుమార్ ల పుష్ప సినిమా సెన్సేషనల్ సక్సెస్ ను సొంతం చేసుకోవడంతో ప్రస్తుతం చేస్తున్న పుష్ప 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పుష్ప 2 సినిమా వెయ్యి కోట్ల వసూళ్ల టార్గెట్ తో దర్శకుడు సుకుమార్ వర్క్ చేస్తున్నట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. అల్లు అర్జున్ కు ఉన్న పాన్ ఇండియా స్టార్ డమ్ తో సినిమా స్థాయి అమాంతం పెరిగింది.పుష్ప 2 వెయిట్ పెంచేందుకు గాను భారీ ఎత్తున స్టార్ కాస్టింగ్ తీసుకుంటున్నారు. అంతే కాకుండా ఈ సినిమా పై ఉన్న అంచనాలు పెంచే విధంగా బాలీవుడ్ స్టార్ హీరోను నటింపజేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఖిలాడీ స్టార్ అక్షయ్ కుమార్ పుష్ప 2 లో కనిపించబోతున్నాడు.హిందీ లో పుష్ప 2 సినిమా కి మంచి బిజినెస్ జరగడానికి గాను అక్షయ్ కుమార్ వంటి స్టార్ ఉంటే కచ్చితంగా అంచనాలు పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. చిన్న పాత్రలో అయినా కూడా అక్షయ్ కుమార్ కనిపించబోతున్న నేపథ్యంలో అక్కడ భారీగా వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి.దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా లో హీరోయిన్ గా రష్మిక మందన్నా నటిస్తున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ లో సమంత తో ఐటం సాంగ్ చేయించారు. ఈ సారి ఎవరు ఐటం సాంగ్ చేస్తారు అనేది ఆసక్తిగా మారింది. రష్మిక మాత్రమే కాకుండా మరో హీరోయిన్ పాత్ర లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి.మొత్తానికి పుష్ప 2 గురించి వారానికి ఒకటి రెండు పుకార్ల చొప్పున వస్తూనే ఉన్నాయి. వీటిలో ఏది నిజం.. ఏది అబద్ధం అనేది తెలియాలి అంటే సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. పుష్ప 2 సినిమా రిలీజ్ విషయంలో ఎప్పుడు క్లారిటీ వస్తుందా అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# బ్యాడ్ టైమ్ లో బుట్టబొమ్మకు మెగా ఆఫర్

చాలాకాలంగా సరైన్ హిట్ లేక సతమతమవుతున్న పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే.. ఓ యంగ్ హీరో తో కలిసి నటించేందుకు సిద్ధమైందని ప్రచారం సాగుతోంది. అది కూడా మెగా హీరోతోనట. ప్రస్తుతం ఈ విషయం జోరుగా ప్రచారం సాగుతోంది. వివరాల్లోకి వెళితే.చిత్రపరిశ్రమ లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే ఈ కలర్ఫుల్ వరల్డ్ రంగుల ప్రపంచం లో ఏదీ శాశ్వతం కాదు. రాత్రికి రాత్రే స్టార్ స్టేటస్ను అందుకోవచ్చు. అదే సమయం లో ఒక్కసారిగా కెరీర్లో కిందకి పడిపోవచ్చు. ఇప్పుడు పూజ హెగ్డే పరిస్థితి కూడా అలానే ఉన్నట్టు కనిపిస్తోంది.'ఒక లైలా కోసం' చిత్రం తో చిత్రపరిశ్రమ కు పరిచయమైన పూజాహెగ్డే.. ఆ తర్వాత స్టార్ హీరోల కు జోడీ గా నటిస్తూ వరుస హిట్లను అందుకుంది. దర్శకులు లక్కీ హీరోయిన్గా కూడా మారిపోయింది. కానీ రోజులు ఎప్పుడూ ఒకలా ఉండవు కదా. ఒక్కసారిగా కెరీర్ డౌన్లో పడిపోయింది. గతేడాది నుంచి ఇప్పటివరకు వరుసగా ఐదు డిజాస్టర్లను అందుకుంది. రీసెంట్గా మహేశ్ బాబు గుంటూరు కారం పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల నుంచి కూడా తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆమె కెరీర్ సందిగ్ధం లో పడింది.ఈ క్రమంలోనే ఇప్పుడీ ముద్దుగుమ్మ ఓ యువ హీరోతో జోడీ కట్టేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. గతం లోనూ ఆమె కెరీర్ పీక్ స్టేజ్లో ఉన్నప్పుడు యంగ్ హీరో అక్కినేని అఖిల్తో కలిసి సినిమా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు 'విరూపాక్ష'తో రీసెంట్గా సూపర్ హిట్ అందుకున్న మెగా హీరో సాయి తేజ్తో కలిసి సినిమా చేయనుందని తెలిసింది. సంపత్ నంది దర్శకత్వం లో ఈ సినిమా రూపొందనుందట. పూర్తిస్థాయి మాస్ ఎంటర్టైనర్గా దీన్ని నిర్మించాల ని ప్లాన్ చేస్తున్నారట.ఇప్పటికే దర్శక నిర్మాతలు.. పూజాను సంప్రదించారని సమాచారం అందింది. పూజా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని టాక్ కూడా వినిపిస్తోంది. త్వరలోనే అధికార ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ మూవీ షూటింగ్ ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉందట. ఈ చిత్రంలో సాయి తేజ్ కొత్త లుక్ లో కనిపించనున్నారట. ఇకపోతే త్వరలోనే పవన్ కల్యాణ్ తో కలిసి 'బ్రో'గా రాబోతున్నారు సాయితేజ్. జులై 29న సినిమా గ్రాండ్గా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# దిల్ రాజు – సుకుమార్.. రిజెక్ట్ చేసిన హీరోయిన్!



ఎన్ని సినిమాలు చేసినా కూడా ఈ రోజుల్లో కొంతమందికి సరైన గుర్తింపు రాదు. ఒక బ్రాండ్ ఇమేజ్ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తూ ఉంటారు. కమర్షియల్ సినిమాలు ఎన్ని చేసినా సరైన టెక్నీషియన్ చేతిలో పడే వరకు కూడా ఆ క్రేజ్ అయితే రాదు. ముఖ్యంగా దిల్ రాజు లాంటి నిర్మాత ప్రొడక్షన్లో ఒక సినిమా చేసే ఆఫర్ దొరికితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మిస్ చేసుకోరు.ఇక ఇలాంటి బడా నిర్మాతతో సుకుమార్ చేతులు కలిపితే ఇక ఆ గోల్డెన్ ఛాన్స్ అయితే ఎలాగైనా దక్కించుకోవాలని అనుకుంటారు. కానీ ఒక హీరోయిన్ మాత్రం ఇద్దరూ కలిసి ఉన్న ఒక ప్రాజెక్టును మాత్రం రిజెక్ట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు ప్రస్తుతం బిజీ బిజీగా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు అందుకుంటున్న శ్రీలీల అని తెలుస్తోంది.ఈ బ్యూటీ పెళ్లి సందడి సినిమాతో మంచి క్రేజ్ అందుకొని ఆ తర్వాత ధమాకా సినిమాతో 100 కోట్ల బాక్సాఫీస్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇక అప్పటినుంచి గ్యాప్ లేకుండా దూసుకుపోతోంది. అయితే సుకుమార్ అలాగే దిల్ రాజు సంయుక్తంగా నిర్మించబోయే ఒక సినిమాలో ఈ బ్యూటీకి ఆఫర్ ఇచ్చారట. కానీ ఆమె చేయలేనని చెప్పేసిందట. ఆ ప్రాజెక్టు మరేదో కాదు దిల్ రాజు సోదరుడి కొడుకు ఆశిష్ సినిమా.సెల్ఫిష్ అనే ఆ సినివ ాలో ప్రస్తుతం 'లవ్ టుడే' ఫేమ్ ఇవానా హీరోయిన్ గా నటిస్తోంది. అయితే ఆమె కంటే ముందే శ్రీలీల ను అనుకున్నారు. సుకుమార్ కూడా ఒక నిర్మాతగా ఇందులో ఉన్నారు. ఆయన శిష్యుడు కాశీ విశాల్ ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. అయితే మొదట కథ ఫిక్స్ అవ్వగానే శ్రీలీల సినిమాకు బాగా సెట్ అవుతుంది అని సుకుమార్ సలహా ఇచ్చారట.ఇక దిల్ రాజు టీం ఆమెను కలిసింది కానీ అప్పటికే శ్రీలీల చాలా బిజీగా మారిపోయింది. ఆ టైమ్ లో ధమాకా సినిమాతో పాటు మరికొన్ని ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉన్నాయి. ఇక డేట్స్ అడ్జస్ట్ చేయలేక దిల్ రాజు ఆఫర్ ను సున్నితంగానే తిరస్కరించిందట. ఆ విధంగా ఈ బ్యూటీ ఈ టాలీవుడ్ బిగ్ ప్రొడ్యూసర్ డైరెక్టర్స్ ఆఫర్ ను రిజెక్ట్ చేసింది. మరి భవిష్యత్తులో దిల్ రాజు ప్రొడక్షన్లో ఆమెకు ఛాన్స్ వస్తుందో లేదో చూడాలి.

# దేవర : రావణను మించిన పాత్రలో..!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ లేదా నవంబర్ వరకు సినిమా షూటింగ్ ను ముగించాలనే పట్టుదలతో ఎన్టీఆర్.. కొరటాల శివ లు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.ఇక ఈ సినిమా లో బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు అంటూ అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. హీరోగా సైఫ్ అలీ ఖాన్ రేంజ్ ఏంటో అందరికి తెల్సిందే. ఆ రేంజ్ కు తగ్గట్లుగానే దేవర సినిమా లో ఆయన పాత్ర ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం దేవర సినిమా లో సైఫ్ అలీ ఖాన్ పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతుందట. అంతే కాకుండా కొన్ని సన్నివేశాల్లో సైఫ్ అలీ ఖాన్ ను మరీ వైల్డ్ గా చూపించబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి.సైఫ్ అలీ ఖాన్ పాత్ర సినిమా లో చాలా ప్రత్యేకంగా ఉంటుందని... ఆ పాత్ర విలనిజం కు నిలువెత్తు నిదర్శనం అన్నట్లుగా ఉంటుందని కూడా టాక్ వినిపిస్తుంది. ఆదిపురుష్ సినిమా లో రావణ్ పాత్రలో చాలా వైల్డ్ గా కనిపించిన సైఫ్ అదే తరహా లో దేవరలో కనిపించబోతున్నాడు.దేవర సినిమా లో రావణ పాత్రను మించి సైఫ్ పాత్ర ఉంటుందని ఇన్ సైడ్ టాక్. మొత్తానికి దేవర సినిమా పై అంచనాలు పెంచే విధంగా సైఫ్ అలీ ఖాన్ పాత్ర గురించి ప్రచారం జరుగుతోంది. ఇక ఈ సినిమా లో హీరోయిన్ గా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెల్సిందే.వచ్చే ఏడాది సమ్మర్ లో ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత జాతీయ.. అంతర్జాతీయ స్థాయిలో ఎన్టీఆర్ క్రేజ్ భారీగా పెరిగింది. అందుకే ఈ సినిమా పై పాన్ ఇండియా రేంజ్ లో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి.

# సలార్ 2 - వార్ 2 పూర్తయ్యాకే ఎన్టీఆర్ తో నీల్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. నిజానికి నీల్ తోఎన్టీఆర్31ని మైత్రి సంస్థ ప్రకటించి చాలా కాలమే అవుతున్నా రెగ్యులర్ చిత్రీకరణ అంతకంతకు ఆలస్యమవుతోంది. ఓవైపు కేజీఎఫ్ 2 పని పూర్తి చేసిన ప్రశాంత్ నీల్ వెంటనే ప్రభాస్ తో సలార్ చిత్రాన్ని ప్రారంభించాడు.సలార్ మొదలు పెట్టాక అది రెండు భాగాలుగా ఎక్స్ టెంట్ అవ్వడంతో ఇప్పుడు ఎన్టీఆర్ తో సినిమా అంతకంతకు ఆలస్యమవుతోంది. తారక్–నీల్ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ 2024లో ప్రారంభం కావాల్సి ఉండగా ఇప్పుడు మరింత ఆలస్యమవుతోందని సమాచారం.ఎన్టీఆర్ 31ని ప్రారంభించే ముందు సలార్ రెండవ భాగాన్ని పూర్తి చేయాలనియ ప్రశాంత్ నీల్ భావిస్తున్నాడు. ఎన్టీఆర్ 31 షూటింగ్ పూర్తిగా విదేశాల్లోనే చిత్రీకరించాల్సి ఉంటుంది. అందువల్ల ఇరు సినిమాల సెట్స్ కి ప్రయాణాలు ఇబ్బందికరం. అందుకే ప్రశాంత్ నీల్ పూర్తిగా సలార్ 2 పైనే దృష్టి సారించాలని భావిస్తున్నట్టు ఫిలింనగర్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూర్తిగా తన సమయంలో 5 నెలల్ని ఎన్టీఆర్ 31 టాకీ చిత్రీకరణ కోసం కేటాయించాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నాడు. అయితే తారక్ లైనప్ కూడా దీని ప్రకారమే ఫిట్ అయిందని కూడా తెలుస్తోంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించనున్న వార్ 2లో హృతిక్ రోషన్ తో ఎన్టీఆర్ నటిస్తున్న సంగతి తెలిసిందే.కొరటాలతో దేవర ను పూర్తి చేస్తూనే అతడు వార్ 2ని కూడా పూర్తి చేస్తాడు. ఎన్టీఆర్ 31 ప్రారంభించే ముందు వార్ 2 చిత్రీకరణ తర్వాత సుదీర్ఘ విరామం తీసుకోవాలని తారక్ భావిస్తున్నారట. దీనిని బట్టి ఎన్టీఆర్ 31 షూటింగ్ 2024 చివరిలో ప్రారంభమయ్యేందుకు ఛాన్సుందని తెలుస్తోంది. తారక్ సరసన జంజీర్ ఫేం ప్రియాంక చోప్రా కథానాయికగా నటించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పీసీతో నీల్ చర్చలు జరుపుతున్నారని కూడా టాక్ వినిపిస్తోంది.



# చిన్న 'ఇడియట్' ని పరిచయం చేసిన పెద్ద ఇడియట్!!




మాస్ మహారాజా రవితేజ హీరో గా నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ఇడియట్ సినిమా చాలా స్పెషల్ అనడంలో సందేహం లేదు. అంతకు ముందు వరకు హీరో పాత్ర తీరు ఒక తరహాలో ఉండేది.. ఇడియట్ సినిమా తర్వాత తెలుగు సినిమా హీరో పద్ధతి.. మేనరిజం మారిపోయింది. హీరో అంటే ఇలా కూడా ఉండొచ్చు అన్నట్లుగా ఇడియట్ సినిమా ఒక బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది అనడం లో సందేమం లేదు.రవితేజ 'ఇడియట్' సినిమాకు సీక్వెల్ లేదా ప్రీక్వెల్ చేయాల ని అభిమానులు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారు. ఆ మధ్య ఇడియట్ సినిమా సీక్వెల్ సినిమా రాబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ కార్యరూపం దాల్చలేదు. ఎట్టకేలకు మరో ఇడియట్ రాబోతున్నాడు. అది కూడా రవితేజ ఫ్యామిలీకి చెందిన వాడే కావడం తో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.రవితేజ సోదరుడు రఘు తనయుడు మాధవ్ హీరో గా పరిచయం అవ్వబోతున్నాడు. జెజె ఆర్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న సినిమాకు 'మిస్టర్ ఇడియట్' అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మిస్టర్ ఇడియట్ పోస్టర్ ను.. టైటిల్ ను సీనియర్ ఇడియట్ అయిన రవితేజ రివీల్ చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించింది.మిస్టర్ ఇడియట్ సినిమా లో హీరో కాస్త ప్లే బాయ్ గా కనిపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోస్టర్ ని చూస్తూ ఉంటే ఇద్దరు ముద్దుగుమ్మల మధ్య హీరో రొమాంటిక్ సన్నివేశాలు.. లవ్ సన్నివేశాలు చాలానే ఉండబోతున్నట్లుగా అనిపిస్తుంది. మిస్టర్ ఇడియట్ సినిమా పై అంచనాలు భారీ గా పెరిగేలా రవితేజ తో ఫస్ట్ లుక్ ను విడుదల చేయించారు.పెళ్లి సందడి సినిమా తో దర్శకురాలి గా పరిచయం అయిన గౌరీ రోణంకి ఈ సినిమా కు దర్శకత్వం వహిస్తున్నారు. విభిన్నమైన ప్రేమ కథ.. ఈతరం ప్రేక్షకుల కు కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ తో ఈ సినిమా ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ సినిమా హిట్ అయితే హీరోగా మాధవ్ కి ఇండస్ట్రీ లో మంచి ఫ్యూచర్ ఉండటం ఖాయం.

## పట్టణంలో పారిశుధ్య పై అకస్మిక తనిఖీలు



నంద్యాల మా ప్రతినిధి జూలై 10 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో సోమవారం నాడు ఉదయం సంజీవ నగర్ గేటు. . శానిటేషన్ పై. డ్రైనేజీ. గురించి పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . పారిశుధ్యంపై తనిఖీలు నిర్వహించి . పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహణపై పలు సూచనలు చేశారు.. కమిషనర్ వెంట డీఈ జయబారత్ రెడ్డి . హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ. శివ ప్రసాద్ రెడ్డి . మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం





ఎమ్మిగనూరు టౌన్ జూలై 10 విభారె న్యూస్:-గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సోమవారం 23వ వార్డులో సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పర్యటించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంట వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేశారని అన్నారు. ప్రజల వద్దకే పథకాలను వివరించి లబ్ధి పొందేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని వెంట ఉన్న అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

కర్నూలు జూలై 10 విభారె న్యూస్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కర్నూలు జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు బి బతకన్న డిమాండ్ చేశారు. ఈరోజు ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యాలయంలో సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో ఐఎన్టియుసి కార్యక్రమాల గురించి చర్చించడం అయినది. ఈ చర్చలో ఈ నెలలో జరిగే కార్యక్రమాల గురించి అన్ని ఐఎన్టియుసి అనుబంధ సంగాలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించడం అయినది. ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే ఆనందం ని సెక్రెటరీగా కే మహేష్ ని ట్రెజరర్ గా ఆర్ రాముడుని నియమించడం జరిగింది. కమిటీ తీర్మానంతో ఈ నిర్ణయం తీసుకొని నియమించి ఉన్నాము. ఈ నియమక పత్రములు ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న చేతుల మీద ఇవ్వడం జరిగింది. ఈ సమావేశము నందు గవర్నమెంట్ ప్రెస్ ఐ ఎన్ టి సి కన్నయ్య, జి జేమ్స్ వైస్ ప్రెసిడెంట్, కర్నూలు ఇన్చార్జి ప్రసాద్, కోడుమూరు ఇంచార్జ్ ప్రతాప్,అడ్వకేట్ తిక్క స్వామి,కే పౌలు,సాయిల్, రంగన్న, పేపర్ మిల్ ఎంప్లాయిస్ మద్దిలేటి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లు ఫ్రీ

### వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి జూలై 10.విభారె న్యూస్ :- అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు రూపొందించిన “ జగనన్న సురక్ష కార్యక్రమం” లో భాగంగా సోమవారం 14 వార్డు యందు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది , పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ది కొరకు అవసరమగు ధృవీకరణ పత్రాలను జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంప్ లో పొందవచ్చు అని అన్నారు . ఈ క్యాంప్ లో లబ్దిదారులు కోరిన కుల, నివాస ధృవీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, జనన మరియు మరణ ధృవీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు రైతుల గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు మొదలగు 11 రకాల సేవలకు సంబందించిన ధృవీకరణ పత్రాలను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ఈ క్యాంప్ లో జారీ చేయడం జరుగుతుందని ప్రజలకు సూచించారు . అర్హత ఉండి ఎవరైనా నమోదు చేసుకోని యెడల క్యాంప్ రోజు వచ్చి నమోదు చేసుకోవచ్చు. అటువంటి వారికి మరలా ఒకరోజు క్యాంప్ ఏర్పాటు చేసి సంబంధిత ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.

## టిడ్కో గృహాలు పేదలకు ఇవ్వకపోతే దసరా పండుగ నాటికి సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు పంచుతాం :సిపిఐ





కర్నూలు, జులై 10విభారె న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు రాజీవిహార్ సెంటర్ లోని అంబేద్కర్ భవనం నుండి వేలాదిమంది పేదలతో ర్యాలీ చేసి కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య ర్యాలీలో లబ్ధిదారులతో నడవడం జరిగినది. ర్యాలీలో వైసిపి ప్రభుత్వ పేదల ఇండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి పూర్తయిన ఇండ్లను లబ్ధిదారులకు ఇచ్చి పూర్తిగాని పూర్తి చేసి కర్నూలు నగర పేద ప్రజలకు తక్షణమే పంపిణీ చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది కలెక్టరేట్ చేరుకున్న ర్యాలీ అక్కడ మహా ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షుడిగా హాజరైన వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా పేదలపై ప్రేమ ఉంటే కర్నూలు నగరంలో పేదలు డిపాజిట్ కట్టిన కట్టినా కూడా నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు పోవడం చాలా దారుణమని గృహాలను టిడ్కో .ఇందిరమ్మ గృహాలను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని లేనిపక్షంలో భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దసరా పండుగకి పేదలకు పంపిణీ చేస్తామని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇందిరమ్మ గృహాలైతే దాదాపుగా 14 సంవత్సరాల అవుతున్న పూర్తి చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల విధానాలును ఖండిస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో గృహాలబ్దారుల సాధన సమితి కన్వీనర్ కే జగన్నాథం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప ఎస్ఎన్ రసూల్ నగర పార్టీ సహాయ కార్యదర్శి మహేష్ శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, బీసన్న ఈశ్వర్ సోమన్న నల్లన్న అన్వర్ కుమార్ మహిళా నాయకురాలు గిడ్డమ్మ శ్రావణి కోటమ్మ వరలక్ష్మి అమీనాభి ఆటో యూనియన్ నాయకులు కిట్టు రాము రామచంద్ర శ్రీకాంత్ బాబయ్య బాలస్వామి ఏఐఎస్ఎఫ్ సోమన్న మునిస్వామి ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి లబ్ధిదారులను ఉత్సాహపరిస్తూ ఉందాం నాయకులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాముడు నాగరాజు శివ మహేష్ పాల్గొన్నారు. ధర్నా అనంతరం లబ్ధిదారుల దగ్గరికి డిఆర్ఓ వచ్చి లబ్ధిదారులు చెప్పిన విషయాలన్నీ సమస్యలన్నీ విని త్వరలోనే పరిష్కరిస్తాం .

## పోలీసు స్పందనకు 125 ఫిర్యాదులు

### జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి.



నంద్యాల మా ప్రతినిధి జూలై 10 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 125 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫిర్యాదులపై అదికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని మరియు ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ మరియు సర్కిల్ ఆఫీసులలో డీయస్పీ ఆఫీసులలో స్పందన కార్యాక్రమం నిర్వహించి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి .వెంకట రాముడు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్ , సీఐ దస్తగిరి బాబు పాల్గొన్నారు.

## ఐ.సి.డి.ఎస్ కు బడ్జెట్ పెంచాలి

### అంగన్వాడి ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం ఇవ్వాలి.

### ఎం..ఏ. గఫూర్



కర్నూలు, జులై 10విభారె న్యూస్ :ఐసిడిఎస్ పథకానికి బడ్జెట్ను పెంచాలని అంగన్వాడీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం పెంచి కనీసం 15 వేల రూపాయలు అయినా ఇవ్వాలని సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ గఫూర్అన్నారు అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కర్నూలు ధర్నా చౌక్ (శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహం దగ్గర) 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ తన అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువ వేతనం ఇస్తానని జగన్ గారు హామీ ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం 13500 అంగన్వాడి ఉద్యోగులకు ఇస్తుందని ఇచ్చిన మాట ప్రకారం వేతనం పెంచ లేదని. కనీసం 15000 రూపాయలైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ పథకమైన ఐసిడిఎస్ కు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ను తగ్గిస్తూ వస్తుందని విమర్శించారు బడ్జెట్ తగ్గించడం వల్ల పథకము నడిచే పరిస్థితి లేదని ఐసిడిఎస్ కి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు రిటైర్మెంట్ తర్వాత గ్రా జ్యుటీ ఇవ్వాలని చెప్పిందని కానీ మన రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వానికి కానీ పట్టడం లేదని విమర్శించారు ప్రక్క రాష్ట్రం మైన కర్ణాటకలో అంగన్వాడి ఉద్యోగులు 10 రోజులపాటు ఆందోళన చేసి అప్పటి ప్రభుత్వాన్ని మెడలు మంచి హక్కులు సాధించుకోవడం జరిగిందని ప్రస్తుతం ఇప్పుడు కొనసాగుతున్న ప్రభుత్వం కూడా గతంలో ఇచ్చిన హామీని మేము అమలు చేస్తామని తెలియజేసిందని ఆయన తెలిపారు అంగన్వాడి ఉద్యోగులు ఆందోళనకు పిలిపిస్తే దాని నిర్వీరం చేయడం కోసం సచివాలయ ఉద్యోగులను ఉపయోగించుకోవడం దారుణమైన చర్య అని ఆయన అన్నారు ఐసిడిఎస్ పథకంలోని లబ్ధిదారులకు నాణ్యమైనటువంటి తిండిని పెట్టాలని కోరారు అంగన్వాడి ఉద్యోగులు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక సందర్భాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు

## కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు-ఏఐటీయూసీ




నంద్యాల పట్టణ సమితినంద్యాల మా ప్రతినిధి జూలై 10 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న ఆయాలకు వేతనాలు పెంటాలని ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ మున్సిపల్ ప్రైమరీ స్కూళ్లలో పనిచేస్తున్న ఆయాలకు నెలకు 2000- 3000.. వేతనాలు వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని అది కూడా సక్రమంగా అందించకుండా ఇప్పటికీ దాదాపుగా 5 నెలలు కావస్తున్న వారికి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. వారికి ప్రతినెలా వేతనాలు చెల్లించి వారిని వారి కుటుంబాలను వీధిన పడకుండా ఆదుకోవాలని అన్నారు. అలా లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామలమ్మ శారదమ్మ మేరమ్మ పద్మావతి మున్నిసాభేగం కరీం బేగం లు పాల్గొన్నారు.

## రామతీర్థంలో వేలం పాటలు వాయిదా



ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 10 విభారె న్యూస్ :- మండలంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో సోమవారం జరిగిన టెంకాయల అంగడి వేలంపాటల్లో సరైన పాట రానందున వేలాలు వాయిదా వేసినట్లు ఈవో సాయి జయచంద్రా రెడ్డి, ఇన్స్పెక్టర్ హరిచంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరిగి వేలం పాటలు ఈనెల 17న నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంపాటల్లో పాల్గొన తలచిన వారు పూర్తి వివరాలకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## బంగారు ‘టమోటా’ప్రభుత్వం స్పందించి ధరలను నియంత్రించాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 10 విభారె న్యూస్ :- ప్రస్తుతం మార్కెట్లో టమోటా ధర చూస్తుంటే సామాన్య వినియోగదారుడు టమోటా కొనలేని పరిస్థితిలో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితికి అద్దం పట్టేలాగా ఒక మోతుబరి తన మెడలో బంగారం బదులు టమోటా దండను ధరించి బజారులో తిరుగుతున్న తీరు చిత్రం రూపంలో చిత్రకారుడు విజయ్ చిత్రీకరించాడు. ఈ సందర్భంగా పరిస్థితి చేజారకముందే ప్రభుత్వం స్పందించి ధరలను నియంత్రించాలని చిత్రకారుడు విజయ్ అభిప్రాయపడ్డారు.

## నేడు మంగళవారం పురస్కరించుకొని అమ్మవారికి శాకాంబరి అలంకరణ.

కర్నూలు జూలై 10 విభారె న్యూస్. పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ మరియూ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారల దివ్య ఆశీస్సులతో కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా

11-07-2023 మంగళవారం శ్రీ మహాగౌరీ అమ్మవారికి శాకాంబరీ అలంకరణ చేయబడును. ఉదయం 10 గం లకు శ్రీ దుర్గా సహస్రనామ పూర్వకంగా లక్ష కుంకుమార్చన జరుపబడును. భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొని అమ్మవారి అనుగ్రహము పొందగలరని కోరుచున్నాము. వివరములకు డి.లక్ష్మీనరసింహ శర్మ 8008774086.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190